వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 01, ఫిబ్రవరి 2026 16 పేజీలు

# వీఐపీల వలలో.. మేడారం



వన దేవతల సన్నిధిలో పొలిటికల్ దర్భానిదే రాజ్యం
కోటి యాబై లక్షల మంది దేవతలను దర్శించుకున్నారని అంచనా
"వీవీఐపీ" ల వాహనాలు,స్థానిక ఆటోలతో భక్తులకు తప్పని పాట్లు
వనదేవతల సన్నిధిలో సామాన్య భక్తులు విలవిల...
వన దేవతలు దర్శన భాగ్యానికి సామాన్యుడు దూరం
చేతులెత్తేసిన ఆర్టీసీ...
విద్యుత్ శాఖ సేవలు బేష్...
వీఐపీ మత్తు కమ్మిన మేడారం

## ముగిసిన వనదేవతల జాతర

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త :** వనదేవతల వనప్రవేశంతో మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ముగిసినా.. ఈ జాతర నిర్వహణపై మాత్రం తీవ్ర అసంతృప్తి వెల్లువెత్తుతోంది. కోటి యాబై లక్షల మందికి పైగా భక్తులు వనదేవతలను దర్శించుకున్నారని అధికార అంచనాలు చెబుతున్నాయి. కానీ ఆ మహాజాతరలో భక్తి కన్నా ఎక్కువగా కనిపించింది. "వీవీఐపీ" 'వీఐపీ దర్పం' 'పరిపాలనా వైఫల్యమనే విమర్శలు భక్తుల నుండి వినిపిస్తున్నాయి.

2 లో..



బేస్ మెంట్, పిల్లర్లకే పరిమితమైన డబుల్ బెడ్ రూమ్ లు
ఇందిరమ్మ పథకంలో అర్హత కోల్పోయిన నిరుపేదలు

2 లో..

# ప్రభుత్వ ప్రకటనతో నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరేనా.....!?

**చిట్యాల, జనవరి 31 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో నిరుపేదలకు మంజూరు చేసిన రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణాలు బేసిమెంట్, పిల్లర్లకు పరిమితమై దర్శనమిస్తున్నాయి. దీంతో నిరుపేదల సొంత ఇంటి కల కలగానే మిగిలిపోయింది. దీంతో నిరుపేదలంతా నిరాశరయులై పూరి గుడిసెల్లో జీవనాలను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణాలు పూర్తికాక వివిధ దశల్లో ఉన్న డబ్బులు బెడ్ రూమ్ ఇల్లను పూర్తిచేయాలని



2 లో..

# రామప్ప సన్నిధిలో వేలాది మంది భక్తులు

## దర్శించుకున్న వారిలో ప్రముఖులు, ఉన్నతాధికారులు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** మేడారం మహా జాతర సందర్భంగా తిరుగుప్రయాణంలో పాలంపేటలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయాన్ని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. గతవారం రోజులుగా సుదూర ప్రాంతాల నుండి వచ్చిన

# వీవీఐపీ"ల వలలో మేడారం..



**ముగిసిన వనదేవతల జాతర**

ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసి జాతర శనివారం రాత్రి ముగిసింది. జనవరి 28 నుంచి నాలుగు రోజులపాటు అట్టహాసంగా సాగిన మేడారం మహాజాతర (జనవరి 31) ముగిసింది.సమ్మక్క సారలమ్మ జనం వీడి తిరిగి వన ప్రవేశం చేశారు. దీంతో కన్నుల పండుగగా జరిగిన మేడారం మహా జాతర అధికారికంగా ముగిసింది.అయితే అమ్మలు వనానికి కదిలే వేళ కూడా భక్తులు లక్షలలో వన దేవతల దర్శనానికి వస్తూనే ఉన్నారు.తల్లుల వనప్రవేశంతో వన జాతర ముగిసింది. సాయంత్రం సమయంలో గద్దెలను పరిశుభ్రం చేసి, గిరిజన పూజారులులైట్లను ఆర్పివేసి.. వెన్నెల కాంతిలో గద్దెల వద్ద అమ్మవార్లకు తుది పూజలు నిర్వహించారు.సమ్మక్క తల్లిని చిలుకలగుట్టకు, సారలమ్మను కన్నెపల్లి ఆలయానికి, పగిడిద్దరాజును మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లకు, గోవిందరాజులను ఏటూరినాగారం మండలం కొండాయ్ గ్రామానికి పూజారులు ఊరేగింపుగా తీసుకెళ్లారు. దేవతల వనప్రవేశంతో మేడారం మహా జాతర ముగిసింది.

**వీవీఐపీ వాహనాలకే రెడ్ కార్పెట్..**

మేడారం పురవీధుల్లో భక్తులకు నడక కూడా దుర్లభంగా మారింది.వీఐపీ, వీవీఐపీ వాహనాల కాన్వాయ్లు మేడారాన్ని ముట్టడించడంతో ప్రధాన మార్గాలు పూర్తిగా స్తంభించిపోయాయి. స్థానిక ఆటోలు, పాసులేని వీఐపీ వాహనాలు ఇష్టారాజ్యంగా తిరగడంతో సామాన్య భక్తులు గంటల తరబడి రోడ్లపైనే పడిగాపులు కాసేలా చేశాయి. దర్శనం కోసమే కాదు.. కేవలం అడుగు ముందుకు వేయడానికే భక్తులు పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది

**పొలిటికల్ దర్బానిదే రాజ్యం**

వీఐపీ, వీవీఐపీ పాస్లు చేతిలో ఉన్నా ప్రయోజనం లేకుండా పోయిందన్న ఆవేదన భక్తుల్లో వ్యక్తమవుతోంది. పాస్ వ్యవస్థ ఒక ప్రహసనంగా మారగా, 'ఎవరి వాహనం ఎంత పెద్దదైతే అంత ప్రాధాన్యం' అన్న దుర్మార్గమైన వ్యవస్థ మేడారంలో నడిచిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.పొలిటికల్ దర్బానిదే రాజ్యంగా నడిచిందని భక్తుల నుండి తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి.

**అదుపుతప్పిన ట్రాఫిక్..**

చేతులెత్తేసిన యంత్రాంగం ప్రముఖుల వాహనాల రాకపోకలతో జాతర మొత్తం ట్రాఫిక్ అదుపు తప్పి, అధికారులు నిస్సహాయంగా మారిపోయారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మేడారం పూర్తిగా 'వీఐపీ వల'లో చిక్కుకోగా, సామాన్య భక్తులు వనదేవతల సన్నిధిలోనే విలవిల్లాడారు. భక్తుల బాధలు పట్టించుకునే దిక్కు లేకుండా పోయిందన్న వేదన స్పష్టంగా కనిపించింది.ఆర్టీసీ చేతులెత్తేయడం.. విద్యుత్ శాఖకే మెప్పు.భక్తుల రాకపోకలకు కీలకమైన ఆర్టీసీ సేవలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శలు గుప్పుమంటున్నాయి.సరైన బస్సులు లేక భక్తులు కాలినడకన, ఆటోలపైనే ఆధారపడాల్సి వచ్చింది. మరోవైపు విద్యుత్ శాఖ మాత్రం నిరంతర విద్యుత్ సరఫరాతో కొంతమేరకు ఊరటనిచ్చిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్యుత్ వెలుగు జిలుగులతో మేడారంలో మరో కొత్త లోకం ఆవిష్కృతమైందని భక్తులన్నారు. ఎక్కడ చూసిన రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన కళ్ళు మిరుమిట్లు గొలిపే సుందర దృశ్యాలతో భక్తులను మరో లోకంలో విహరింపజేసింది.

**వైద్య సేవల వైఫల్యం.. ఆరుగురు మృతి..?**

అత్యంత ఆందోళన కలిగించే అంశం హెల్త్ డిపార్ట్మెంట్ పనితీరుపై వచ్చిన ఆరోపణలే. సరైన వైద్య సేవలు అత్యవసర అందక ఆరుగురు భక్తులు మృతి చెందినట్లు జాతర ప్రాంగణంలో టాక్ జోరుగా నడుస్తోంది.నిజమైతే ఇది చిన్న విషయం కాదు.. ఇది ప్రభుత్వ యంత్రాంగం ఘోర వైఫల్యానికి నిదర్శనమేనన్న విమర్శలు భక్తుల నుండి వినిపిస్తున్నాయి.భక్తి జాతరలో వీవీఐపీ సంస్కృతితో ప్రభుత్వానికి చెడ్డ పేరు..భక్తి, విశ్వాసాలకి ప్రతీకగా నిలిచే మేడారం మహాజాతరలో వీవీఐపీ సంస్కృతి పెత్తనం చలాయించడంతో ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు తెస్తోందని భక్తులు ఆవేదన చెందుతున్నారు. మెరుగైన సౌకర్యాలతో మంచి చేయాలన్న ఉద్దేశంతో జాతర నిర్వహణకు పెద్దఎత్తున నిధులు కేటాయించిన ప్రభుత్వానికి.. ఈ వీవీఐపీ వ్యవస్థ వల్ల ప్రభుత్వానికి అపప్రథ పడుతోందన్న అభిప్రాయం భక్తుల్లో వ్యక్తమవుతోంది.

**ప్రజాక్షేత్రంలో మోగుతున్న అనేక ప్రశ్నలు...**

మేడారం లాంటి మహాజాతరలోనైనా..వీఐపీ సామాన్య భక్తుల మధ్య తేడా ఉండాలా..?హోదాను బట్టే వనదేవతలు దర్శన భాగ్యమా...?ఈ ప్రశ్నలకు ప్రభుత్వం,ఉన్నతాధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.లేకపోతే.. భక్తి జాతరపై వీవీఐపీ మచ్చ శాశ్వతంగా మిగిలిపోతుందన్న హెచ్చరిక భక్తుల నుండి స్పష్టంగా వినిపిస్తోంది



# ప్రభుత్వ ప్రకటనతో నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరేనా.....!?

(మొదటి పేజీ తరువాయి..)

సంకల్పించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రెండు పడకల గదుల ఇ ల్ల నిర్మాణాలను గృహ నిర్మాణ సంస్థకు అప్పగించింది. ఇందుకు సంబంధించిన వివరాలతో కూడిన ఉత్తర్వులను సిఎస్ కె రామచంద్రారావు శుక్రవారం జారీ చేశారు. గతంలో డబుల్ బెడ్ రూమ్ గృహాల నిర్మాణాలను వివిధ ప్రభుత్వ శాఖలకు, ఇంజనీరింగ్ అధికారులకు బాధ్యతలు అప్పగించింది. ఇది ఇలా ఉండగా కొన్ని కొన్ని మండలాలు, గ్రామాలలో కమిటీల ఆధ్వర్యంలో గృహ నిర్మాణాలు చేపట్టాలని గతంలో ఆదేశించింది.

అయితే గత ప్రభుత్వాలు ఆశించిన మేరకు గృహ నిర్మాణాల్లో సత్ ఫలితాలు రాకుండా పోయాయి. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరయ్యాయని ఎగిరి గంతేసిన లబ్ధిదారులు, ఆయా ప్రభుత్వ శాఖలు, ఇంజనీరింగ్ అధికారులు చేతులు ఎత్తేయడంతో నిరాశే ఎదురయింది. ఏడాదికి నియోజకవర్గానికి దశలవారీగా గృహాలను గత ప్రభుత్వం మంజూరు చేసింది. పదేళ్ళ గడిచినా గృహ నిర్మాణాల్లో పురోగతి లేకుండా పోయింది. డబుల్ బెడ్ రూమ్ గృహాలు మంజూరైన లబ్ధిదారులకు తిరిగి ఇందిరమ్మ గృహాల మంజూరి లో అర్హత కోల్పోవాల్సి న దుస్థితి నెలకొంది. దీంతో నిరుపేదలైన లబ్ధిదారుల పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిగా తయారైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలో 26 గ్రామపంచాయతీలు ఉండగా పదేళ్లపాటు దశలవారీగా చల్లగరిగ గ్రామానికి 120 డబుల్ బెడ్ రూమ్ లు మంజూరయ్యాయి. అలాగే జూకల్ గ్రామానికి 75, చిట్యాల గ్రామానికి 75 మంజూరు కాగా, బిలో పావర్టీ కింద 15 గృహాలను అప్పటి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి స్థానిక విలేకరులకు కేటాయించి, 75 లోనే కేటాయించగా, జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎలాగూ డబుల్ బెడ్ రూమ్ గృహాలు మంజూరు అయ్యాయని తెలిసి, ఇద్దరు లబ్ధిదారులు గృహ నిర్మాణాలను చేపట్టి పూర్తి చేశారు. మిగతావారు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో నిర్మాణాలు చేపట్టి వివిధ దశల్లో నిలిపివేశారు. వెంచరామి గ్రామానికి 20 , కురుమ పల్లె గ్రామానికి 30, గోపాలపురం గ్రామానికి 62 గృహాలను మంజూరు చేయగా లబ్ధిదారులు సుమారు 30 మంది ముందుకు వచ్చి తమ సొంత ఖర్చులతో గృహ నిర్మాణాలను పూర్తి చేసి నివాసాలు ఉంటున్నారని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. అయితే గృహాల నిర్మాణంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులకు అప్పటి ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ప్రభుత్వ, అధికారుల నిర్లక్ష్యం వెరసి నిరుపేదలైన లబ్ధిదారులకు శాపంగా మారాయి. ప్రభుత్వం మారడంతో డబుల్ బెడ్ రూమ్ ల పురోగతి ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిచిపోయిన రెండు పడకల గదుల ఇల్ల నిర్మాణాల పై దృష్టి సారించింది. నిరుపేదల ఇళ్ల కలను సాకారం చేసేందుకు ఉపక్రమించింది. ఇల్ల నిర్మాణాలను దశలవారీగా త్వరగా పూర్తి చేయాలనే ఆదేశాలను జారీ చేసింది. అయితే గృహ నిర్మాణాలను నిబంధనలకు లోబడి త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు లబ్ధిదారులకు అప్పగించాలని గృహ నిర్మాణ సంస్థకు ఇచ్చిన ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. రెండు పడకల గదుల నిర్మాణాలను తిరిగి పూర్తి చేయడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని జిల్లా, మండల అధికారులు స్వాగతిస్తుండగా నిరుపేదలైన లబ్ధిదారులు ఎగిరి గంతేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత శాఖ దీని వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.

# రామప్ప సన్నిధిలో వేలాదిమంది భక్తులు

(మొదటి పేజీ తరువాయి..)



భక్తులతో రామప్ప దేవాలయం కిటకిటలాడుతుంది. భక్తుల రద్దీ నియంత్రణ కోసం క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో భక్తులకు దర్శనం సాఫీగా సాగింది. భక్తుల సౌకర్యార్థం జాతరలో మంచినీటి, వైద్య, విద్యుత్ లైటింగ్, పార్కింగ్, స్నాన ఘట్టాలు, తాత్కాలిక మరుగుదొడ్లు, తదితర ఏర్పాట్లు అధికారులు ఏర్పాటు చేశారు. శుక్ర శనివారా లోనే దాదాపు 40 వేల మంది భక్తులు దేవాలయాన్ని దర్శించుకున్నట్లు రామప్ప దేవాలయం ఈవో బిల్లా శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం రోజు కూడా భక్తుల తాకిడి ఉంటుందని ఈవో తెలిపారు. భక్తుల వాహనాలతో రామప్ప పరిసర ప్రాంతాల పార్కింగ్ స్థలాల తో పాటు రోడ్లమీద కూడా వాహనాలు నిలిచాయి. కాగా రామప్ప దేవాలయానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక కొందరు రాలేక, వచ్చిన వారు ఇంటికి చేరుకోవడానికి వాహనాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో 200 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.రామప్పను దర్శించుకున్న ప్రముఖులు ఉన్నతాధికారులు పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవక్షేత్రం రామప్ప దేవాలయాన్ని శనివారం ప్రముఖులు దర్శించుకున్నారు.

హైకోర్టు జడ్జీలు సృజన, రాణి, వారి కుటుంబ సభ్యులతో పాటు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తో పాటు వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు దర్శించుకున్న వారిలో ఉన్నారు. దేవాలయం పూజారులు హరీష్ శర్మ ఉమాశంకర్ పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదములు అందించి శేష వస్త్రాలతో సత్కరించారు. దేవాలయం గైడ్ లు గోరంట్ల విజయకుమార్ తాడబోయిన వెంకటేష్ లు దేవాలయం యొక్క శిల్పుల చాతుర్యతను విశిష్టతలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చల్లగొండ రాజు, ఉపసర్పంచ్ చింతం ప్రకాష్, పోలీస్, రెవెన్యూ, దేవదాయ, పర్యాటక, ములుగు కోర్టు, సంబంధిత శాఖల సిబ్బంది, పాల్గొన్నారు.

# బహుజనులకు రాజ్యాధికారమే గద్దర్ ఆశయం

**నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త**



ప్రజా కవి తెలంగాణ ఏర్పాటు యుద్ధనౌక గద్దర్ ఆశయాలు సాధించడం అంటే బహుజనులు రాజ్యాధికారం సాధించడమే అని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం గద్దర్ 77వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ముందుగా ఆ మహానుభావుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ.. గద్దర్ తన ఆటపాట ద్వారా ప్రజలను చైతన్యపరిచి ప్రశ్నించడం నేర్పిన మహనీయుడని గుర్తు చేశారు. బహుజనులకు రాజ్యాధికారం రావడమే తన లక్ష్యమని తన జీవితంలో ప్రతి నిమిషం ఎస్సీ ఎస్టీ బీసీలైన కూలీలు పేద రైతులు కార్మిక రంగాలకు చెందిన వారి కోసమే తన గలాన్ని కలాన్ని ఉపయోగించిన మహా ప్రజాకవి గద్దర్ని గుర్తు చేశారు. ఆధిపత్య పాలకుల నియంతృత్వం దోపిడీని ఎదిరించడమే కాకుండా వెనుకబడిన కులాలను అణగారిన వర్గాలలో ప్రశ్నించే తత్వాన్ని చైతన్యాన్ని నింపడం కోసమే కృషి చేసిన మహనీయుడు గద్దర్ అని గుర్తు చేశారు. బహుజనులకు రాజ్యాధికారం రావాలన్న ఆయన కలలను సాకారం చేయాలంటే బహుజనులంతా ఏకం కావాలని ఇదే గద్దర్కి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టి సాంబయ్య. అన్నగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికిరత్నం నాగేల్లి శ్రీధర్ సురేష్ భూస. కుమారస్వామి. కడియాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన సర్పంచ్ సరిత

**మహదేవపూర్, జనవరి 31, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మద్దులపల్లి సర్పంచ్ ఎల్లుల సరిత గ్రామంలోని పలు ముఖ్య సమస్యలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి శనివారం తీసుకెళ్లారు. ఈసందర్భంగా మంత్రిని కలిసిన సర్పంచ్ సరిత, గ్రామంలో మౌళిక సదుపాయాల అభివృద్ధి కోసం పలు వినతులను అందజేశారు. మద్దులపల్లి గ్రామంలోని వివిధ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం, నీటి సరఫరా మౌళిక సదుపాయాలు, గ్రామంలో విద్యుత్ సరఫరా ఇతర అవసరాలకు సంబంధించిన విషయాలపై వివరణాత్మక వినతిపత్రాన్ని మంత్రికి అందజేసినట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామంలోని పలు కాలనీల్లో లేని మార్గాలకు సీసీ రోడ్లు నిర్మించాలని, ఇది రైతులు, స్త్రీలు, చిన్నారుల ప్రయాణానికి సహాయకరమని సర్పంచ్ సరిత ప్రత్యేకంగా ఒత్తిడి చేసినట్లు తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మద్దులపల్లి గ్రామంలో సీసీ రోడ్ల మంజూరుకు అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. 'గ్రామీణ ప్రాంతాల మౌళిక సదుపాయల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని మంత్రి తెలిపినట్లు వివరించారు. అదేవిధంగా ఇతర సమస్యల పట్ల అందజేసిన వినతుల పరిష్కారానికి మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇట్టి హామీతో గ్రామస్థులలో మద్దతు వ్యక్తమైందని సర్పంచ్ సరిత తెలిపారు. మద్దులపల్లి గ్రామంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, సర్పంచ్ సరిత నాయకత్వంలో గ్రామంలో బతుకమ్మ, దసరా వంటి సాంస్కృతిక కార్యక్రమాలు, పంచాయతీ సమావేశాలు విజయవంతంగా జరుగుతున్నాయని అన్నారు. దీంతో గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారానికి సర్పంచ్ సరిత పాత్రను మరింత బలోపేతం చేస్తోందన్నారు. ఈ మేరకు గ్రామస్థులు మంత్రి హామీపై సంతోషం వ్యక్తం చేస్తూ, త్వరలోనే పనులు ప్రారంభం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తాం..

## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ..జిల్లాలోస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 60 శాతం జరిగినట్లు తెలిపారు. జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, శాతం పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్‌లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఇంటి నుండి ఖచ్చితమైన వివరాలు సేకరిస్తామని అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ శాతాన్ని పెంచేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేసేలా ఆదేశాలు ఇస్తామని తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను నిర్ధారించి, శాతం పెంచే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లను వెంటనే నియమించుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మ్యాపింగ్ సమయంలో తప్పు ఎంట్రీలు, తప్పు లింకింగ్‌లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఓటర్ల సౌలభ్యం కొరకు "బుక్ ఎ కాల్" సదుపాయంపై విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఓటరు పేరు సరైన పోలింగ్ స్టేషన్‌కు మ్యాప్ కావడం ప్రజాస్వామ్యానికి కీలకమని, అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,ఎన్నికల విభాగం పర్యవీక్షకులు అబ్బాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

====

# ఎన్నికల ఫిర్యాదుల కోసం కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు – 2026 నిర్వహణ నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో 24/7 హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఈ హెల్ప్‌డెస్క్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సందేహాలు, సూచనలు స్వీకరించబడతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి జిల్లా యంత్రాంగానికి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలోపు పరిష్కరించి, వాటి నివేదికలను ఎన్నికల సంఘానికి పంపనున్నట్లు తెలిపారు.ఈ హెల్ప్‌డెస్క్‌కు సంబంధించిన సెల్ నంబర్: 90306 32608 కాగా, ఇది 24 గంటల పాటు (ఎ జ ల స ) అందుబాటులో ఉంటుందని తెలిపారు.

–హెల్ప్‌డెస్క్ నిర్వహణకు కింది సిబ్బందిని నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. నాయబ్ తహసీల్దార్(ఎన్నికలు) హెచ్ సూపరింటెండెంట్ – ఎస్.కే. అమ్జద్ అహ్మద్ అబ్బాస్, ఐటీ సెల్ (ఎన్నికలు) – ఎస్. సువర్ణ, సీనియర్ అసిస్టెంట్, – పి. నవీన్, ఎన్నికల విధుల్లో నిరక్ష ్యం వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని




# ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి

**బచ్చన్నపేట, జనవరి 14 ప్రభాతవార్త**



:ద్విచక్ర వాహనాం డికోని మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో ఆలింపూర్ గ్రామంలో నేషనల్ హైవే 365బి పై చోటు చేసుకుంది. జనగామ జిల్లా బచ్చన్నపేట మండల ఆలింపూర్ గ్రామానికి చెందిన పాకాల పద్మ, (55) మహీళ రోడ్డు దాటుతున్న క్రమంలో సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చిట్యాల గ్రామానికి తమ్మునూరి విష్ణు ద్విచక్ర వాహనం వచ్చి డికొనడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి భర్త నరసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ హమీద్ కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలు పాకాల పద్మకు వివాహం అయిన ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

# పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య

**రఘునాథపల్లి జనవరి 31 ప్రభాత వార్త:**



పురుగుల మందుతాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఆంధ్రతండాలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాలోతు సింహాద్రి(55) తన కున్న కొద్ది పాటి వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో పెండ్లి ఈడుకు వచ్చిన కూతురుకు రూ.20 లక్షలు ఇచ్చి వివాహాం చేశాడు. దీంతో పెండ్లికి తెచ్చిన అప్పును ఏలా చెల్లించేదని మనస్థాపం చెంది శుక్రవారం పురుగుల మందుతాగి ఆపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబసభ్యులు, గ్రామస్తులు చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరం గల్లు ఎంజీఎంకు తరలించిగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబసభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దార్యప్తు చేస్తున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక్క కుమారుడు ఉన్నారు.

# ఘనంగా శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి వార కళ్యాణ

**చిల్పూర్ జనవరి 31ప్రభాత వార్త**



:చిల్పూర్ మండల కేంద్రం లో అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్య కేశత్రం అయినా శ్రీ బుగులు వెంకటేశ్వరా స్వామి ఆలయం లో శనివారం స్వామివారి కళ్యాణము వేదమంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా అన్న ప్రసాద దాతలు ధర్మసాగర్ గ్రామానికి చెందిన తౌటిరెడ్డి తార పెద్దిరెడ్డి, అఖిల టేకులగూడెం హాజరై అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమం ఆలయ ఈవో బి. లక్ష్మీ ప్రసన్న, ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె. మోహన్, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు

**–ఆపరేషన్ స్మైల్ ద్వారా 70 మంది బాల కార్మికులకు విముక్తి**

**–జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** బాలకార్మికుల నివారణ కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్‌లో జిల్లా వ్యాప్తంగా 70 మంది బాలకార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ శనివారం ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమం కోసం 2 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా జనవరి 1 నుండి జనవరి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 70 మంది బాల కార్మికులను గుర్తించడమైంది అని తెలిపారు. వారిలో 55 మంది బాలురు, 15 మంది బాలికలు ఉన్నారని వివరించారు. భూపాలపల్లి సబ్ డివిజన్‌లో మొత్తం 23 మంది బాల కార్మికులు ఉండగా, అందులో బాలికలు 07, 21 మంది బాలురు ఉన్నారు. కాటారం సబ్ డివిజన్‌లో మొత్తం 47 మంది బాల కార్మికులు ఉండగా, అందులో 39 మంది బాలురు, 08 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన మొత్తం 70 మంది బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను ప్రమాదకరమైన ప్రదేశాల్లో పనిలో పెట్టుకున్న యజమానులపై కేసులు నమోదు చేసి, బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. 14 సంవత్సరాల లోపు గల బాలలను ఎలాంటి పనుల్లోనూ పెట్టరాదని, అలాగే 15 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలలను ప్రమాదకరమైన పనుల్లో పెట్టడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. బాల కార్మికులుగా ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మన అందరిదని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. ఎక్కడైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో పోలీస్ శాఖ విద్యాశాఖ కార్మిక శాఖ డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ విభాగం సమన్వయంతో పని చేసి, 70 మంది బాల కార్మికులను విముక్తులుగా చేసినందుకు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అభినందించారు.

# ముగిసిన జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

**–నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని పిలుపు**

**–విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించిన ఏఎస్పీ నరేష్ కుమార్, డిటీఓ సంధాని**



**మహదేవపూర్, జనవరి 31, ప్రభాతవార్త** మహదేవపూర్ మండలకేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవ ముగింపు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎస్పీ నరేష్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి (డిటీఓ) మహమ్మద్ సంధాని హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవ సరమని పేర్కొన్నారు. రోడ్డు దాటే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ప్రాముఖ్యత, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులందరితో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.



**–బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి..**

ట్రాఫిక్ నిబంధనలను పాటించడం అనేది ఒక భారం కాదని, అది ప్రతి పౌరుడి బాధ్యత అని ఏఎస్పీ నరేష్ కుమార్ తెలిపారు. అజాగ్రత్త, నిరక్ష ్యం మరియు మితిమీరిన వేగం వల్లే అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనివల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కూడా ఈ విషయాలను వివరించి సమాజంలో మార్పు తీసుకు రావాలని సూచించారు. వాహన దారులు సురక్షి త ప్రయాణం సాగించడం ద్వారా తమ కుటుంబంతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా భద్రత కల్పించిన వారవుతారని డీటీవో సంధాని పేర్కొన్నారు. ఈ ముగింపు వేడుకల్లో కాటారం డీఎస్పీ ఎ.సూర్య నారాయణ, ఐఎంవీఐలు సుందర్ లాల్, శ్రీనివాస్, ఐరాడ్ డీపీఎం లక్ష ్మణ్, కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య, మహదేవపూర్ సర్పంచ్ హసీనా బానో, గ్రీన్ ఉడ్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హత గల నామినేషన్లను మాత్రమే చెల్లుబాటు చేయాలి..

**–మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుఫణీంద్ర రెడ్డి**



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుఫణీంద్ర రెడ్డి శనివారం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఎన్నికల నిబంధనల ప్రకారం పూర్తిగా పారదర్శకంగా, జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. అర్హత గల నామినేషన్లను మాత్రమే చెల్లుబాటు చేయాలని, ఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ప్రతి నామినేషన్‌ను నిశితంగా పరిశీలించాలని సూచించారు. అలాగే, చెల్లుబాటు అయిన అభ్యర్థుల జాబితాను తక్షణమే ప్రజలకు తెలిసే విధంగా మున్సిపల్ కార్యాలయ నోటీస్ బోర్డులో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్షి ్మ, రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు జవాబుదారితనంగా ఉండాలి..

**–ఆర్టీఐ క్యాలెండర్ ఆవిష్కరణలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్**



**కాటారం, జనవరి 31, ప్రభాతవార్త** ప్రభుత్వ అధికారులు జవాబు దారీతనంగా ఉండాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్నారు. శనివారం యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ 2026 నూతన క్యాలెండర్‌ను కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం అవినీతి అక్రమాలకు తావు లేకుండా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రామాల అభివృద్ధికి, పాలనలో పారదర్శకత సహ చట్టంతోనే సాధ్యమన్నారు. సహచట్టం సామాన్యుడికి ఒక వజ్రాయుదం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్, మండల కమిటీ సభ్యుడు బూడిద రాజ సమ్మయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.




## అంటరానితనం లేని సమాజమే లక్ష్యం

**–మహదేవపూర్ తహశీల్దార్ రామారావు**

**–రాపెల్లికోటలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం**





**మహదేవపూర్, జనవరి 31, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం రాపెల్లికోట గ్రామములో శనివారం 'పౌర హక్కుల దినోత్సవం' అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. జనవరి–2026 మాసమునకు సంబంధించి నిర్వహించిన ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని, పౌర హక్కుల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తహశీల్దార్ రామారావు మాట్లాడుతూ..రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా గ్రామంలో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) వర్గాల పట్ల ఎటువంటి అంటరానితనం, అస్పృశ్యత లేదా వివక్ష చూపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, వివక్షకు గురైన వారు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని ఆయన అవగాహన కల్పించారు. చట్టపరమైన రక్షణల గురించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అధికారులకు, ప్రజలకు దిశానిర్దేశం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, సామాజిక సమానత్వం కోసం ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో కుల వివక్ష లేని ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారులు (జీపీఓలు) సురేష్, రాజశేఖర్, రాపల్లికోట సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## తపాలా శాఖ గౌరవం..ప్రజల నమ్మకం...

**–తపాల జీవిత భీమా ఆర్థిక భరోసా**

**–పోస్టల్ సబ్ డివిజనల్ అధికారి సయ్యద్ అజారుద్దీన్**



**కాటారం, జనవరి 31, ప్రభాతవార్త** భారత తపాలా శాఖ 142 సంవత్సరాల చరిత్ర కలిగిన పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పీఎల్ఐ) ద్వారా ప్రజలకు భరోసా ఇస్తోందని పోస్టల్ సబ్ డివిజనల్ అధికారి సయ్యద్ అజారుద్దీన్ తెలిపారు. 1884లో ప్రారంభమైన ఈ పథకం, 1995లో ఆర్‌పీఎల్ఐతో గ్రామీణ ప్రజలకు విస్తరించిందని తెలిపారు. ఫిబ్రవరి 01 – పీఎల్ఐ / ఆర్‌పీఎల్ఐ దినోత్సవంసందర్భంగా పథకాల లాభాలపై అవగాహన కల్పిస్తారన్నారు. అర్హతలు పీఎల్ఐ: ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రక్షణ శాఖ సిబ్బంది, ఆర్‌పీఎల్ఐ: రైతులు, కూలీలు, స్వయం ఉపాధి వృత్తిదారులు, గ్రామీణ ప్రజలు. ప్రధాన లాభాలుతక్కువ ప్రీమియం, అధిక రక్షణ. ప్రభుత్వ హామీ, రుణ సదుపాయం.

**–మెచ్యూరిటీలో భారీ చెల్లింపు, కుటుంబ భద్రత..**

**–మంథని ఎల్ఎస్‌జీ పోస్ట్ మాస్టర్, బాలే ప్రభాకర్**

ఫిబ్రవరి 02, 2026న మహా నమోదు దినం అని అన్నారు. అర్హులు సమీప తపాలా కార్యాలయంలో పాలసీ తీసుకోవాలన్నారు. కుటుంబ భవిష్యత్తును రక్షి ంచుకోండని"తపాలా శాఖ – ప్రజల విశ్వాసానికి చిరునామా అని తెలియజేశారు.

# ప్రజా ప్రతినిధులు వారి భాష తీరును మార్చుకోవాలి



**నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగం పట్ల విశ్వసనీయతతో రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజాస్వామ్య వ్యవస్థలో మర్యాదపూర్వకంగా మాట్లాడే విధానాన్ని కొనసాగించాలి తప్ప అహంకారపూరిత భాషను మాట్లాడే విధానాన్ని మార్చుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లాంటి అగ్రకుల అహంకారం గల ఎమ్మెల్యేలకు ప్రజాస్వామ్య వ్యవస్థలో చోటు లేకుండా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ్యులు ప్రజాప్రతినిధులు హుందాగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యానికి వన్నె తెచ్చే విధంగా ఉండాలే కానీ రోత పుట్టించే విధంగా ఉండకూడదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం కేంద్రంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర కు సంబంధించిన కార్యక్రమంలో అక్కడి శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా సమ్మక్క సారలమ్మలను దర్శించుకునే సందర్భంలో ప్రజాస్వామికంగా వివరిస్తూ జాతరను అవహేళన చేసే విధంగా బూతులు మాట్లాడుతూ వ్యవహరించి రోడ్డుమీద బయట ఇంచి ప్రజలకు అసౌకర్యాన్ని కల్పించడమే కాకుండా ప్రయాణికులకు భక్తులకు అసౌకర్యం కలగకుండా పోలీసులు నిర్వహిస్తున్న వారి విధులను ఆటంక పరుస్తూ చెప్పరాని విధంగా దుర్భశలాడటం తోపాటు జిల్లా ఎస్పీకి మతం రంగు పులిమి మాట్లాడడం ఆటవిక వేషాలకు నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు గెలిపించిన ప్రజాప్రతినిధులు శాసనసభ్యులు ఇలాంటి దుర్భసలాడే విధంగా మాట్లాడడం ఇటీవల ఫ్యాషన్ అయిపోయింది అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో హుందాతనంగా మర్యాదకరంగా ప్రవర్తించే ఎమ్మెల్యేలలో మొదటి వరుసలో రేవూరి ప్రకాష్ రెడ్డి ఉంటారని ఆయన గుర్తు చేశారు. ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులను కూడా ఈ జిల్లాలోని ఒకరిద్దరి ఎమ్మెల్యేలు బూతు పరిషత్ పదజాలంతో బండబూతులతో తిట్టడం తీవ్రమైన అంశం అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఆరుసార్లు గెలిచిన మద్ది కాయల ఓంకార్ తర్వాత గెలిచిన వ్యక్తి రేవూరి ప్రకాష్ రెడ్డి అని తమదైన శైలిలో నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి ప్రజలతో కేడర్తో అధికారులతో హుందాగా వ్యవహరిస్తున్నారు. నర్సంపేట నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి స్థానిక సంస్థల్లో ఓడిపోయిన అభ్యర్థులను మండలాల వారిగా తిరిగి స్వయంగా కలిసి వారికి భరోసా ఇవ్వడం మంచి పరిణామం అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా జీవితంలో ఉండేవారు హుందాతనంగా మర్యాదగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్యం కాపాడిన వాళ్ళమవుతామన్నారు ఇలాంటి బూతు పురాణాలు వల్లించే ప్రజాప్రతినిధులు ఎంతటి వారైనా సరే వారి చర్యలకు ప్రజాస్వామిక వాదులు ప్రగతిశీల శక్తులు ఖండించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో సైతం అలాంటి వ్యక్తులకు చట్టసభల్లో కూర్చునే అవకాశం లేకుండా చేయాలని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నేల్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికిరత్నం సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, మాటూరి హరీష్ బూస కుమారస్వామి నాగెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తు..తు.. మంత్రంగా పౌరహక్కుల దినోత్సవం

## -ప్రతి నెల తప్పనిసరి నిర్వహించాలని కలెక్టర్‌కు వినతి



**నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త**

ప్రతి నెల చివరి రోజు నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం కొంతమంది అధికారులు చిన్న చూపు చూస్తూ నిర్వహించడం లేదని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శనివారం సబ్ పోస్ట్ ఆఫీస్ ద్వారా జిల్లా కలెక్టర్ సత్య శారదకు రిజిస్టర్ పోస్టు ద్వారా వినతి పత్రాన్ని పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని 13 మండలాల్లో ప్రతి నెల చివరి రోజు నిర్వహించాల్సిన పౌర హక్కుల దినోత్సవం రెవెన్యూ శాఖ ద్వారా నిర్వహించే క్రమంలో ఈ కార్యక్రమం కొన్ని మండలాలలో నిర్వహించకపోగా మరికొన్ని మండలాలలో సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని మండలాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం లేదని ఈ కార్యక్రమానికి విధిగా హాజరుకావాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ తోపాటు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ ఈ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటి అని ఆయన సూటి ప్రశ్న వేశారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించి అంటరానితనం అస్పృశ్యత ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆదేశాలు పాటించకపోవడం లేదని ఆయన పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లాలోని అన్ని మండలాల్లో మండల తాసిల్దారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసి పౌర హక్కుల దినోత్సవ సభలు జరిగేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జనం నుండి వనంలోకి వనదేవతలు





**నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త**

గత నాలుగు రోజుల నుండి అంగరంగ వైభవంగా కొనసాగిన మేడారం జాతరలో భాగంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజు పల్లి శివారు మద్ది మేడారం గోవిందాపూర్ శివారు టేకుల మేడారంలో వనదేవతలైన సమ్మక్క సారలమ్మలు ఘనమైన పూజలు అందుకుని శనివారం వన ప్రవేశం చేయడంతో మేడారం జాతర ఘట్టం ముగిసింది. చివరి రోజు శనివారం వనదేవతల దర్శనం కోసం భక్తులు ఈ రెండు జాతరలలో పోటెత్తారు. శనివారం సాయంత్రం వనదేవతలను వన ప్రవేశం చేయించడానికి జాతర పూజారులు దురిశెట్టి నాగరాజు హరికృష్ణ హర్షవర్ధన్ సమ్మక్కలు సాంప్రదాయ డప్పు చప్పుళ్లతో శివసత్తుల పూనకాల మధ్య కన్నీటి పర్యంతంతో సమ్మక్క సారలమ్మలను వన ప్రవేశం చేయించారు. టేకులమేడారంలో సైతం జాతర పూజారులు సాంప్రదాయ బద్ధంగా అమ్మవార్లను మన ప్రవేశం చేయించారు. చివరి రోజు రెవెన్యూ ఆరోగ్య పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్, పి ఆర్, పోలీస్, శాఖల అధికారులు పంచాయతీ సిబ్బంది మల్టీపర్పస్ వర్కర్లు మన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి జాతర పూజారులు ప్రసాద వితరణ చేపట్టడంతో పాటు అభినందించారు. ఈ కార్యక్రమంలో మద్ది మేడారం పబ్బు రాజేష్, టేకుల మేడారం జాతర చైర్మన్ కొట్టం రాజ్‌కుమార్. పంచాయతీ కార్యదర్శు లు విష్ణు, సుధాకర్, నాగరాజు పల్లి సర్పంచ్ ఎరుకల లలిత రఘు న గోవిందాపూర్ సర్పంచ్ రజిత మోతిలాల్ తోపాటు మిగతా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు. నేడు హుండీల లెక్కింపు గత నాలుగు రోజులుగా అంగరంగ వైభవంగా జరిగిన వనదేవతలైన సమ్మక్క సారలమ్మ జాతర లలో భక్తులు కానుకల రూపంలో సమర్పించుకున్న హుండీలోని ఆదాయాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు లెక్కించనున్నట్లు దేవాదాయ శాఖ అధికారి. తో పాటు జాతర కమిటీ, జాతర పూజారులు పేర్కొన్నారు.

# పెన్షన్ అందించిన సర్పంచ్



**ఖానాపురం, జనవరి 31, ప్రభాతవార్త**

ఖానాపురం మండల కేంద్రానికి చెందిన బోడ హట్య వృద్ధాప్య పెన్షన్ పొందుతూ మృతి చెందగా మృతుడి మరణానంతరం అతని భార్య బోడ లక్ష్మికి నూతన ఓపీ డీసీజ్ పొజ్ కన్వర్షన్ పెన్షన్ డబ్బులు 2016 లను ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజ, జూనియర్ అసిస్టెంట్ రాములు, వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, భూక్య స్రవంతి, ఈలపొంగు కొమురమ్మ పోస్ట్ మాస్టర్ అఫ్రోజ్, గ్రామస్తులు నూనెల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట, జనవరి 31, ప్రభాతవార్త**

మండలంలోని జల్లి గ్రామంలో మృతుడి కుటుంబానికి దాతలు బియ్యం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కాసాని రాజు ఇటీవల కుటుంబ కారణాలతో మనస్తాపానికి గురై మృతి చెందిన విషయం తెలిసిందే కాగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తొగరు చెన్నారెడ్డి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మృతుడి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు మెంబర్ నూనె స్వామి, మంద శంకర్, ఆకుల మహేష్, వల్లాజి మహేందర్, పిల్లల వీరన్న, పులి చేరు నరేష్, నల్లగుంట్ల శ్రీను, కాసాని రమేష్ పాల్గొన్నారు.

# కార్యకర్త మృతి పట్ల సంతాపం

**చెన్నారావుపేట, జనవరి 31, ప్రభాతవార్త**

మండలంలోని కోనాపురం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త మృతి పట్ల ఆ పార్టీ నాయకులు విచారణ వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరే ప్రభాకర్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన రమేష్ వారి భౌతికకాయన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, వార్డు మెంబెర్స్ పోతరాజు రాజు, అన్నెబోయిన రమేష్, పురం మల్లయ్య, నందికొండ దేవేందర్ రెడ్డి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు క్రరే రమేష్, కీసరి రమేష్, కోరే అశోక్, కోరే రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కళాజాత

**నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త**



మండల పరిధిలోని నల్లబెల్లి రుద్రాగూడెం గ్రామంలో టి.జి.బి బ్యాంక్ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు ఆర్థిక అక్షరాస్యత సదస్సు కళాజాత నిర్వహించారు. బ్యాంక్ ద్వారా పొందే ఉపయోగా లను వివరించారు. క్రాప్ లోను తీసుకున్న వారు ఏడాది కాలంలో పునరుద్ధరణ చేయడం వలన 7 వడ్డీ మా త్రమే పడుతుందని, కేంద్ర ప్రభుత్వం నుండి 3 వడ్డీ రాయతి పొంద వచ్చు న్నారు. రైతులు వెంటనే బ్యాంక్ కి వచ్చి రెన్యువల్ చేయగలరన్నారు. లేని యెడల వడ్డీ రాయితీ రాకపోను, అధిక వడ్డీ విధించబడుతుందన్నారు. ఇతర బ్యాంక్ లతో పోల్చితే టి.జి.బి లో ఫిక్సడ్ డిపాజిట్ లపై అధిక వడ్డీ(6.45 )పొందవచ్చన్నారు. వయోవృద్ధులకు 0.50 ఇంకా అధన వడ్డీ వర్తిస్తుంది అన్నారు. బంగారు ఋణాలపై వ్యవసాయ నిమిత్తం రూ.9000/ గ్రాముకి చొప్పున ఋణం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్ ఆఫీసర్ కిరణ్, మహేందర్, భానుమూర్తి, నల్లబెల్లి సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, రుద్రగూడెం సర్పంచ్ సుజాత, వి.ఓ.ఏ.లు సుదర్శన్, లలిత, బ్యాంక్ మిత్రలు సుధాగాని ప్రమోద్, రాజేందర్, రాకేష్ హాజరయ్యారు.

# మేడారంలో ముమ్మరంగా పారిశుధ్యం పనులు

మంగపేట జనవరి 31 ప్రభాత వార్త.,





శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ములుగు జిల్లాలో మేడారం జాతరలో పంచాయితీ రాజ్, మున్సిపల్, సానిటేషన్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివి, మేడారం మహా జాతరలో మున్సిపల్, పంచాయతీరాజ్, హెల్త్ వర్కర్స్ అధికారి నుండి కిందిస్థాయి పారిశుధ్య కార్మికుల వరకు సుమారు 5 వేల మంది నిత్యం 24 గంటలు అందుబాటులో ఉంటూ రోడ్లు, మరుగుదొడ్లు, పారిశుద్ధం నిర్వహణ చేస్తూ సేవలు అందిస్తున్నారు, జాతరకు నెల రోజుల ముందు నుండి పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జాతర అనంతరం కూడా పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతాయని సంబంధిత అధికారులు చెప్పారు, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నుండి ఈ హెల్త్ సానిటేషన్ వర్కర్లను తీసుకోవడం జరిగింది, డిపిఓ, డివిజనల్ పిఓలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు నిత్యం అమ్మవారి గద్దెల ప్రాంగణం ఇతర కార్యాలయాలు అధికారుల నివాస ప్రాంతాలు, రహదారుల వెంబడి, మరుగుదొడ్ల పరిశుభ్రత, క్లీనింగ్ , బ్లీచింగ్ తదితర ప్రదేశాలలో అంకిత భావంతో సానిటేషన్ పనులు నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా హెల్త్ సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది, సేకరించిన చెత్త వేస్టేజ్ ని ప్రత్యేక ట్రాక్టర్లు,ట్రాలీ ఆటోలు తదితర వాహనల ద్వారా సెక్రిగేషన్ చేసి తరలించడం జరుగుతుంది, అధికారులు జాతరలో సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు, జాతర నిర్వహణలో గ్రామీణ మంచినీటి సరఫరా త్రాగునీరు అందించడం, హెల్త్ శానిటేషన్ పనులు, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ తదితర మహా జాతరలో సెక్టార్ విభాగాల వారీగా సేవలు విధులు నిర్వహిస్తున్నారు,

# చేతులెత్తేసిన ఆర్టీసీ

అదుపు చేయలేక పోయిన పోలీసులు.

తిరుగు ప్రయాణం లో భక్తులు.

సమయానికి బస్సులు లేక ఆందోళన.

ఎవరికి చెప్పాలో తెలియక దిగాలుగా భక్తులు.







**మంగపేట జనవరి31, ప్రభాతవార్త.** అమ్మవార్ల దర్శనం చేసుకున్నాం ఇక ఇంటికి వెళ్దామనుకుని బయలు దేరిన భక్తులుకు బస్ స్టాండ్ వద్దకు రాగానే గుండెల్లో పిడుగు పడ్డట్టు అయింది. తమ ఊర్లకు వెళ్లాలంటే బస్సులు లేవు అప్పటికే గంటలకొద్ది భక్తులు బస్సుల కోసం వేచి ఉన్నారు. తమకు తెలిసినవారు బస్సుల్లోనే గంటల కొద్ది ట్రాఫిక్ లో ఇరుక్కు పోయారని చెప్తున్నారని భక్తులు తమ బాధను ఆవేదనను చెప్తున్నారు. మేడారం నుండి తడ్వాయి విశాలంగా ఉన్న రోడ్డుమీద ట్రాఫిక్ జామ్ అయితే పోలుసులు పట్టించు కోలేదని దారిలో నరకం చూశామని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ములుగు వార్త

## మేడారం జాతరం జాతరలో ప్రముఖుల మొక్కులు.

జనవరి, 31 శనివారం



కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్న రాష్ట్ర హైకోర్టు జడ్జి మాధవి దేవి. వారికి దేవాదాయ శాఖ అధికారులు ములుగు జిల్లా జ్యోత్స్న వారికి అమ్మవారి ప్రసాదాలు అందజేశారు,

## వన దేవతలను దర్శించుకున్న ఐఏఎస్, ఐపీఎస్ దంపతులు.

మంగపేట జనవరి31, ప్రభాతవార్త.



వన దేవతలు గద్దెలపై కొలువు దీరడంతో అధికారులు దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకొంటున్నారు. హన్మకొండ కలెక్టర్ ,స్నేహ శబరిష్, మహబూబాద్ ఎస్పీ శబరిష్ లు శనివారం దర్శించుకున్నారు.

# సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీస్సులతో మేడారం మహా జాతర విజయవంతం

మంత్రి సీతక్క.

భక్తుల సహకారంతో ఘనంగా జాతర – మంత్రి సీతక్క.

ఫలించిన ముందస్తు ప్రణాళికలు, నూతన అభివృద్ధి పనులు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర ఈ ఏడాది అత్యంత ఘనంగా, చరిత్రలో నిలిచిపోయే విధంగా విజయవంతంగా ముగిసిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. కోట్లాది మంది భక్తులు ఎలాంటి అసౌకర్యాలు ఎదుర్కోకుండా తల్లులను ప్రశాంతంగా దర్శించుకోవడం ప్రభుత్వ యంత్రాంగం సాధించిన ముఖ్యమైన విజయంగా మంత్రి పేర్కొన్నారు. తల్లుల వన ప్రవేశం అనంతరం మేడారంలోని మీడియా సెంటర్లో మంత్రి సీతక్క మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతర నిర్వహణకు ముందే రూపొందించిన సమగ్ర ప్రణాళికలు, స్పష్టమైన వ్యూహాలు, శాఖల మధ్య సమన్వయంతో చేపట్టిన ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఫలించాయని తెలిపారు. రవాణా సౌకర్యాలు, వైద్య సేవలు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య ఏర్పాట్లు, విద్యుత్, అగ్నిమాపక, పోలీస్ భద్రత వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం వల్ల జాతర ఎక్కడా అంతరాయం లేకుండా సాగిందని చెప్పారు. ఈ ఏడాది జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నూతనంగా చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అమ్మవార్ల గద్దెల ప్రాంగణాలను మరింత సౌకర్యవంతంగా, శోభాయమానంగా తీర్చిదిద్దడం వల్ల భక్తులకు మెరుగైన అనుభూతి లభించిందని తెలిపారు. గద్దెల పరిసరాల్లో విస్తరణ, పాదచారులకు సౌకర్యవంతమైన మార్గాలు, శాశ్వత మౌలిక వసతులు జాతర ప్రతిష్టను మరింత పెంచాయని అన్నారు. ఈ అభివృద్ధి పనుల కారణంగా మేడారం మహాజాతరకు మరింత శోభ చేకూరిందని, సంప్రదాయం ఆధునిక సదుపాయాలు సమన్వయమై భక్తుల మనసును ఆకట్టుకున్నాయని మంత్రి తెలిపారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా చేపట్టిన ఈ పనులు మేడారం చారిత్రక ప్రాధాన్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. ఈ మహాజాతరను విజయవంతం చేయడంలో అహర్నిశలు కృషి చేసిన జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, స్వచ్ఛంద సేవకులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ మంత్రి సీతక్క హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. గుడి అభివృద్ధి పనులు ప్రారంభమైన నాటి నుండి కొన్ని శక్తులు పనికట్టుకుని దుష్ప్రచారం చేశాయని, జాతర సందర్భంగా కూడా సోషల్ మీడియా వేదికగా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేశాయని, వారి ప్రచారాన్ని తిప్పి కొట్టీ తల్లుల సేవలో భక్తులు తరించారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో యుద్ధ ప్రాతిపదికన వంద రోజుల్లోనే మేడారం అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. మేడారం చరిత్రలో సీఎం రేవంత్ రెడ్డి పేరు చిరస్థాయిలో నిలిచిపోతుందన్నారు. మేడారం అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన మంత్రివర్గ సహచరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సహనం, సహకారం వల్లే మేడారం జాతర ఇంత ఘనంగా విజయవంతమైందని పేర్కొంటూ, సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుఖ సంతోషాలు, సమృద్ధి కలగాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.



# జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు గిరిజన బిడ్డ ఎంపిక

–హర్షం వ్యక్తం చేసిన అసోసియేషన్, కళాశాల బృందం..



**కాటారం, జనవరి 31, ప్రభాతవార్త** తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కీర్తి కిరీటంలో మరో మైలురాయి చేరింది. జిల్లాకు చెందిన ట్రైబల్ వెల్ఫేర్ క్రీడాకారుడు ఆర్.అరవింద్ జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీలకు ఎంపికై తన సత్తా చాటారు.

**–రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రదర్శన..**

గత ఏడాది నవంబర్ 18 నుండి 20 వరకు నారాయణపేట జిల్లాలో తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ (బాయ్స్, గర్ల్స్) ఖో ఖో ఛాంపియన్‌షిప్–2026 పోటీలలో అరవింద్ జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించారు. ఈ పోటీల్లో అత్యంత వేగంతో, వ్యూహాత్మక ప్రతిభతో ఆకట్టుకున్న అరవింద్, సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించి తెలంగాణ రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించారు.

**–హర్యానాలో జాతీయ పోటీలు..**

తెలంగాణ జట్టు తరపున ఎంపికైన అరవింద్ శనివారం నుండి ఫిబ్రవరి 4 వరకు హర్యానా రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖో ఖో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చే జట్లతో అరవింద్ తలపడనున్నారు.




–హర్షం వ్యక్తం చేసిన అసోసియేషన్, కళాశాల బృందం..

అరవింద్ జాతీయ స్థాయికి ఎంపికవ్వడం పట్ల జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు టి.లక్ష్మణ్, వేల్పుల కుమార్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత గిరిజన విద్యార్థులు జాతీయ స్థాయికి ఎదగడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. అరవింద్ సాధించిన ఈ విజయానికి కృషి చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాం, పీడీ కూడిమేత మహేందర్, పీఈటీ మంతెన శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, డిప్యూటీ వార్డెన్ రాజబాబు మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందనలు తెలిపి, జాతీయ పోటీల్లో పతకం సాధించాలని ఆకాంక్షించారు.

# ఏటూర్‌నాగారం వార్త

## బయ్యారం మండల విద్యాధికారిగా లక్ష్మణ్‌రావు

బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 31.



మండల విద్యాధికారి దేవేంద్ర చారి శనివారం పదవీ విరమణ చెయ్యడంతో ఆ స్థానంలో బయ్యారం బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లక్ష్మణరావు మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టినట్లు శనివారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను పటిష్టం చేసే దిశగా పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకట్రాంపురం కాంప్లెక్స్ హెచ్ఎం లింగరాజు,ఇతర ఉపాధ్యాయ బృందం బాలు నాయక్,రూప్లా నాయక్,మంగీలాల్, రామారావు,ఎమ్మార్సీ స్టాఫ్ రవి,మోహన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ దారిలో అడ్డంకుల తొలగింపు..

–సర్పంచ్ ఆదేశాలతో ముమ్మరంగా రోడ్డు శుభ్రం పనులు

–జేసిబి సహాయంతో పిచ్చి చెట్లను తొలగించిన పంచాయతీ సిబ్బంది



**కాటారం, జనవరి 31, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని డంపింగ్ యార్డ్ వద్ద నెలకొన్న సమస్యలను గ్రామ యంత్రాంగం పరిష్కరించింది. డంపింగ్ యార్డ్ సమీపంలో కంక చెట్లు, పిచ్చి మొక్కలు దట్టంగా పెరగడంతో చెత్తను తరలించే ట్రాక్టర్లు లోపలికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయాన్ని గమనించిన గ్రామ సర్పంచ్ పంతకాని సడవలి, తక్షణమే స్పందించి రోడ్డును శుభ్రం చేయాలని ఆదేశించారు.సర్పంచ్ ఆదేశాల మేరకు శనివారం 10వ వార్డు మెంబర్ మానేం రాజబాబు పర్యవేక్షణలో గ్రామపంచాయతీ సిబ్బంది, జెసిబి సహాయంతో పిచ్చి చెట్లను తొలగించి, మట్టి రోడ్డును ట్రాక్టర్ల రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా 10వ వార్డు మెంబర్ మానేం రాజబాబు మాట్లాడుతూ..డంపింగ్ యార్డుకు వెళ్లే దారిలో అడ్డంకులు ఉండటం వల్ల పారిశుద్ధ్య పనులకు ఆటంకం కలుగుతోందని, అందుకే ఈ క్లీనింగ్ పనులు చేపట్టినట్లు తెలిపారు. దారిని శుభ్రం చేయడంతో ఇకపై చెత్త తరలింపు ప్రక్రియ వేగవంతం కానుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గౌరోజు పెద్ద రామన్న, దుర్గం మల్లయ్య, మాచర్ల రాజనారాయణ, గోనె వెంకటస్వామి, పొన్నం మహేష్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తరలింపు ప్రయత్నంఅడ్డుకున్న రైతు

ధర్మసాగర్ జనవరి 31( ప్రభాతవార్త



)హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో దేవాదుల మూడో ఫేస్ పైప్‌లైన్‌పై శనివారం అక్రమంగా మట్టి తరలించేందుకు ప్రయత్నం జరిగింది. పైప్‌లైన్‌పై మట్టి తీస్తుండటాన్ని గమనించిన ఓ రైతు వెంటనే అడ్డుకుని సంబంధిత శాఖ అధికారులకు సమాచారం అందించారు. అయితే అక్కడికి వచ్చిన దేవాదుల పైప్‌లైన్ ఉద్యోగి నిరక్ష ్యంగా వ్యవహరిస్తూ రైతు మాటలను పట్టించుకోకపోవడం స్థానికుల్లో ఆగ్రహానికి కారణమైంది. పైప్‌లైన్‌పై మట్టి తవ్వకాలు చేయడం వల్ల ఐదు రోజుల క్రితమే అక్కడ లీకేజీ ఏర్పడిన విషయం తెలిసినా, అధికారులు సరైన చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇలా నిరక్ష ్యంగా వ్యవహరించడం వల్ల భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశముందని వెంటనే పైప్‌లైన్ ప్రాంతంలో మట్టి తరలింపును నిలిపివేసి శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎర్రగుంటపల్లిలో ముమ్మరంగా పిచ్చి మొక్కల తొలగింపు..

రహదారికి ఇరువైపులా శుభ్రం చేయించిన సర్పంచ్ పంతకాని సడవలి

–ప్రయాణీకుల భద్రతే లక్ష్యంగా రోడ్డు క్లీనింగ్ పనులు

**కాటారం, జనవరి 31, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో శనివారం పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పంతకాని సడవలి ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా దట్టంగా పెరిగిన తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలను జెసిబి యంత్రం సహాయంతో తొలగించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లు అడవిలా పెరిగిపోవడం వల్ల వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం, గ్రామ పరిసరాల పరిశుభ్రత కోసం



నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. రహదారిని శుభ్రం చేయించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట పదవ వార్డ్ మెంబర్ మానేం రాజబాబు, స్థానికులు ములకల అంకయ్య, మామిడి దేవేందర్, మనోహర్, సంతోష్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ అమ్మవార్లను,దర్శించుకున్తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్,చైర్మన్,జంగా. రాఘవరెడ్డి.

కాజిపేట్ జనవరి31(ప్రభాత వార్త)



ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరలలో ఒకటి, దీనిని గిరిజన సాంస్కృతిక,వారసత్వంగా భావిస్తారు. మేడారం సమ్మక్కసారలమ్మల జాతరలో వెదురు కర్రలేదైవాలుగా.గద్దెలే,గర్భగుడులుగా కొలిసే దేవతలను మేడారం సమ్మక్కసారలమ్మల జాతరలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్,జంగా.రాఘవరెడ్డి.కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం చేసుకొని నిలువెత్తు బంగారం సమర్పించిఅశేష భక్త జనవాహిని నడుమ, ఆ తల్లుల గద్దెల వద్ద మొక్కులు చెల్లించి, రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని మనసారా వేడుకున్నారు. ఆదివాసీసంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన మేడారం జాతర విశిష్టతను జంగా.రాఘవ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కుంభమేళా, భక్తికి ప్రతీక అయిన మేడారం సమ్మక్కసారలమ్మల ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లుల ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలి

కాజిపేట్ జనవరి31(ప్రభాత వార్త)

కాజీపేట మండలం 44 డివిజన్ అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొనీ పర్యవేక్షించి సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకున్న వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంతి ఐపిఎస్, కే.ఆర్ నాగరాజు, అనంతరం మాట్లాడుతూ సమ్మక్క సారక్క తల్లుల ఆశీస్సులతో వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మరింత అభివృద్ధి చెంది ప్రజలు సుభిక్షంగా జీవించాలని ఆశించారు. ఈ దర్శన కార్యక్రమంలో నీమ్మని.శేఖర్ రావు, 44 డివిజన్ అధ్యక్షులు కాంటెస్ట్ కార్పొరేటర్, రాజారపూ. స్వామి, జాతర కమిటీ చైర్మన్, కోడూరు. బిక్షపతి, కమిటీ కోశాధికారి, బైరి.నాగరాజు, సహాయక కోశాధికారి, బైరి.హరినాథ్,ధర్మకర్త, కాజీపేట మండలం అధ్యక్షులు, సారంపల్లి. శ్రీనివాసరెడ్డి.వరంగల్ జిల్లా జనరల్,సెక్రెటరీ.నక్క.కొమురెల్లి యాదవ్, 43 డివిజన్ అధ్యక్షులు, చింత.ప్రకాష్, బట్టుపల్లి గ్రామ అధ్యక్షులు, జక్కుల.సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నాగపురి.యుగేందర్, చీమల.రాజకుమార్,ధర్మకర్త, నాగపురి రాజన్న,ధర్మకర్త, సంపత్.ధర్మకర్త.కడిపికొండ ఇందిరమ్మ కాలనీ గ్రామ పార్టీ అధ్యక్షులు,సిలువేరు.కరుణాకార్,14 వ డివిజాన్ అధ్యక్షులు, రియాజ్.మహిళ ధర్మకర్తలు, జన్ను.రమ్య,మైదా.శ్రీవిద్య, నాగపురి.బిక్షపతి, మైదం.ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## పేద బిడ్డలు ఉన్నత చదువులు చదవాలి

ఐనవోలుసుబేదారి

ఉన్నత చదువులు చదివి..ఉన్నంతంగా ఎదగడమే లక్ష  యంగా మాస్ సంస్థ పని చే స్తుందని ఉమ్మడి వరంగల్ జిల్లా మాస్ ఇంచార్జ్ డాక్టర్ సినపెల్లి విజయ్ కుమార్ అ న్నారు.మండలంలోని వెంక టాపురం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి రాడపాక భారత్ తండ్రి లేని నిరుపేద విద్యార్థి (దిజులి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ హైదరాబాద్ లో టు ఇయర్ చదువుతున్నాడు. చదువులో ఎంతో ప్రతిభ ఉ న్నా ఆర్థికంగా వెనకబడి ఉన్న కుటుంబం తల్లి కూలి చేసి చది విస్తున్న వీరి కుటుంబం నేప థ్యం తెలుసుకున్న "మహా ఆది సేవ సంస్థ సభ్యులు డాఖిజన్ను నరేందర్ సంస్థ దృష్టికి తీసుక వెళ్లగా శనివారం సంస్థ నుండి విద్యార్థికి కళాశాల ఫీజు పుస్త కాలు,హాస్టల్ వసతి 6 నెలలకు గాను సంస్థ నుండి రూ. 30, 400 ల ఆర్థిక సహాయం అంద జేశారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు డా ఖివిజయ్ కు మార్ మాట్లాడుతూ డా.. బి.ఆర్ అంబేద్కర్ పిలుపైన పే



బ్యాక్ టు ది సొసైటీ " అనే సిద్ధాంతం మీద మాస్ గత 6 సంవత్సరాలుగా మన రెం డు తెలుగు రాష్ట్రాలలో, దాదాపు 250 మంది పేద విద్యార్థులకు ..33,18,208 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇరు తెలుగు రాష్ట్రాలలో అందించినట్లు తెలిపారు. ఎవరైనా నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్యకై ఆర్థికపారమైన ఇబ్బంది ఉన్న , పేద విద్యా ర్థులకి సహాయం చేయదలచిన దాతలు క్రింద నెంబర్ 9010730380 కి కాల్ చేయగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్ సంస్థ సభ్యులు ఇరుగు వెంక్న,ఇల్లందుల బాబు, లింగాల శ్రీనివాస్, డా విక్రమ్ కుమార్, మునిగాల వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ స్థలాల పరిరక్షణ అందరి బాధ్యత



ప్రభాతవార్త సుబేదారి

:వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పూర్తిస్థాయి పట్టణ పరిధిలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలతో పాటు అధికారులపై కూడా ఉందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శనివారం రోజు ఉదయం న్యూ శాయంపేట, 31వ డివిజన్‌లో హనుమకొండ జిల్లా మహిళా, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూ.1.35 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ బాల సదనం (బాలికల) నూతన భవనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.సుమారు 100 మంది రక్షణ సంరక్షణ అవసరమున్న బాలికలకు ఆశ్రయం కల్పించేలా ఈ భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. నిర్ణీత గడువులోపు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మోహన్ రావు, శివశంకర్, డివిజన్ అధ్యక్షులు సురేందర్, ఆర్జేడీ ఝాన్సీ రాణి, జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి జయంతి, హనుమకొండ సిడిపివో విశ్వజ, కాజీపేట తహశీల్దార్ రాజ్‌కుమార్, టీజీఈడబ్ల్యుఐడిసి డీఈఈ రవీందర్, ఏఈ అజీజ్, బాలసదనం సూపరింటెండెంట్ కళ్యాణి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ వెల్ఫర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## బూర్జువా పార్టీలతో పొత్తు కమ్యూనిస్టుల ఐక్యతకు విఘాతం

జనవరి 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఓట్లు సీట్ల కోసం బూర్జువా పాలక పార్టీలతో పొత్తులు పెట్టుకోవడం కమ్యూనిస్టుల ఐక్యతకు విఘాతం కల్గిస్తున్నదని ఎంసిపిఐ(యు) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి అన్నారు. వామపక్ష సామాజిక ఐక్యతతోనే దేశంలో దోపిడి రహిత పాలనను అందించగలుగుతామని అందుకోసం పార్టీ యావత్తు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ఏకశిల పార్కు వద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వల్లెపు ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... దేశంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై భారాలు వేయడంలో ప్రజావ్యతిరేక విధానాలు అవలంబించడంలో పోటీపడుతూ రాజకీయ లబ్ధి



కోసం ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ మతోన్మాద నియంతృత్వ పాలన సాగిస్తున్నారని అందుకు నిదర్శనం పెరిగిపోతున్న పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు నిరుద్యోగం ఆకలి చావులు ఆత్మహత్యలని అన్నారు ఈ ఆవిష్కరణలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్, కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు కర్ర సీతారాం రెడ్డి, ఏ ఐ సి టి యు జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు కూతురు ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క తల్లులను దర్శించుకున్న దేవుని చెప్పే ములుగు.ములుగు.దేవమ్మ

కాజిపేట్ జనవరి31(ప్రభాత వార్త)

కాజీపేట మండలం విష్ణుపురికి చెందిన ములుగు.దేవమ్మ, దేవుని చెప్పే దేవమ్మ భక్తితో, దైవ ఉపాసనలో మునిగిపోయి, దేవుని మహిమలను ఆయన సందేశాలను ఇతరులకు చెప్పేవ్యక్తి,ములుగు.దేవమ్మ దేవునితో దగ్గరి సంబంధం ఉన్న మహిళ దేవుడమ్మ, తల్లుల దర్శనం కోసం అగ్రంపహాడ్లో వెలసిన వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను,ములుగు.కనకయ్య,ములుగు.దేవమ్మ, రాజు, ప్రేమలత, మనుమలు, కుటుంబ సమేతంగాదర్శించుకున్నారు. ఈ సందర్భంగా తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.సమ్మక్కసారలమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజలు సుఖసంతో షాలతో,ఉండాలని,దేవమ్మ(దేవుడమ్మ)వేడుకొన్నారు.



## ఫర్టిలైజర్ యాప్ ద్వారా మాత్రమే యూరియా విక్రయాలు పరకాల ఏడిఏ, జగదీశ్వర్ రెడ్డి...

. దామెర జనవరి 31(ప్రభాత వార్త)



ఫర్టిలైజర్ డీలర్లు మరియు సొసైటీలు యూరియా విక్రయాలను ఫర్టిలైజర్ ఆప్ ద్వారా మాత్రమే చేయాలని తెలిపారు. రైతులు గూగుల్ ప్లే స్టోర్లో ఫర్టిలైజర్ ఆప్ ను డౌన్లోడ్ చేసుకొని వారి పంట వివరాలు నమోదు చేసిన అనంతరం జిల్లాలోని ఏదేని డీలర్ షాపు లేదా సొసైటీ వద్ద అందుబాటులో ఉన్న స్టాకు అనుగుణంగా బుక్ చేసుకోవచ్చు. బుకింగ్ గడువు ముగిసే లోపు బుక్ చేసుకున్న షాపు వద్ద నుంచి యూరియాను కొనుగోలు చేసుకోవాలి. ఈ యాప్ రైతులు సులభంగా యూరియాను కొనుగోలు చేయడానికి ఉపయోగపడుతుందని పిఎసిఎస్ సొసైటీని సందర్శించిన ఏ డి ఏ పరకాల జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అల్లే. రాకేష్, వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలక్క తల్లులను దర్శించుకున్న ఎమ్మెల్యే.కె.ఆర్.నాగరాజు

కాజిపేట్ జనవరి31(ప్రభాత వార్త)



కాజీపేట మండలం పరిధిలోని అమ్మవారిపేటలో వెలసిన చిన్న మేడారం వెదురు కర్రలే దైవాలుగా గద్దెలే గర్భగుడులుగా కొలిసే దేవతలు శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించి, గిరిజన సంప్రదాయాలకు అనుగుణంగా పూజారులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి,కేఆర్.నాగరాజు ఈ పవిత్ర సందర్భంలో వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలందరికీ సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందం కలగాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, సమృద్ధిగా, శాంతియుతంగా వర్ధిల్లాలని అమ్మవార్లను మనస్ఫూర్తిగా పూజించారు.ఈ సందర్భంగా జాతర విజయవంతం చేసిన పోలీసు, మున్సిపాలిటీ, వైద్య, విద్యుత్, తదితర శాఖల వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్, నిమ్మాని.శేఖర్ రావు, చైర్మన్, కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్టీసీ సిబ్బందికి ఆహార పొట్లాలు

జనవరి 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:మేడారం జాతర విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ సిబ్బందికి ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం లో భాగంగ జనవరి 28, 29, 30 తేదీలలో కాజీపేట స్టేడియంలో వరంగల్ 2 డిపో కి చెందిన ఉద్యోగులకు ఆహార పొట్లాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ 2 డిపోకు చెందిన పెద్ది ఇంద్రారెడ్డి కండక్టర్, తన కుమారుడు పెద్ది చంద్రవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇనగాల వెంకటరామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యం ద్వారా వరంగల్ 2 డిపో మేనేజర్ రవిచంద్ర చేతుల మీదుగా మేడారం జాతర విధులు నిర్వహిస్తున్న డిపో ఉద్యోగులందరికీ 3 రోజులపాటు ఆహార పొట్లాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవానీ తో పాటు డిపో ఉద్యోగులందరూ పాల్గొన్నారు

## తునికాకు సేకరణ పనులను వెంటనే ప్రారంభించాలి

**అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిర్ర సూరి**

*వరంగల్ సిటి జనవరి31 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తునికాకు సేకరణ పనులు వెంటనే చేపట్టాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం ఎఐయుకెఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి డిమాండ్ చేశారు.శనివారం సిపిఐ (ఎం.ఎల్)మాస్ లైన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తునికాకు సేకరణ కోసం



కాంట్రాక్టులను పిలిచి పనులు ప్రారంభించాలని కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.విజయలక్ష్మి కి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడారు.ఏజెన్సీ ప్రాంతంలో వేసవికాల పంటలైన తునికాకు సేకరణ కోసం గిరిజన లకు50 ఆకులతో కూడిన తునికాకు కట్టకు రూ.6/ ప్రభుత్వ ధరగా నిర్ణయించాలన్నారు. కూలీలకు రావాల్సిన బోనస్ డబ్బులు చెల్లింపుల్లో అవకతవకలు,అవినీతి, అక్రమాలు సరి చేసి పెండింగ్ బోనస్ డబ్బులను ఆకు సేకరణ ముందే ఇవ్వాలన్నారు.తునికాకు సేకరణ కోసం దాదాపు ఆరు లక్షల గిరిజన కూలీలు ఉన్నారు.పని చేసే చోట సంభవించే ప్రమాదాలకు తగిన నష్టపరిహారం, ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ డివిజన్ నాయకులు మైదం పాణి, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు,బిక్కు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో ఎర్రబెల్లి ఇంటింటిప్రచారం

**ప్రారంభించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి, మాజీ ఎమ్మెల్యే ఆరూరి**

*వర్ధన్నపేట/వరంగల్ జనవరి 31 ప్రభాతవార్త*

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో మున్సిపల్ ఎన్నికలల్లో భాగంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, బిఆర్ఎస్



పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థుల తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల వేల అధికార ప్రతిపక్షాలు పట్టణ కేంద్రంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ పార్టీ శిలాఫలకాలు వేసినవే ప్రారంభోత్సవాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 90 శాతం మా కౌన్సిలర్లే గెలిచారు. కాంగ్రెస్ పార్టీ ఈ మున్సిపల్ ఎలక్షన్లలో అట్టర్ ఫెయిల్ అయితదని అన్నారు. వంద పడకల ఆసుపత్రి మూడు దిక్కుల ఓపెనింగ్ చేశారని ఏద్దవా చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బంగారం రికవరీ చేసిన వేలేరు పోలీసులు

**16లక్షల విలువ గల బంగారాన్ని భాధితులకు అందజేత**

*వరంగల్ క్రైం జనవరి 31 ప్రభాతవార్త*

పోగొట్టుకున్న సుమారు 16 లక్షల రూపాయలు విలువగల 100 గ్రాముల బంగారు ఆభరణాలను వేలేరు పోలీసులు తిరిగి బాధితులకు అందజేసారు. వేలేరు మండలం కేంద్రానికి చెందిన గంజి రమేష్ బాబు తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం లింగంపల్లి సమ్మక్క సారలమ్మ జాతరకు కారులో బయలుదేరారు. మార్గ మధ్యలో మినరల్ వాటర్ ని ట్యాంక్ లో నింపుకునేందుకు, వాటర్ ట్యాంక్ ను తీసే క్రమంలో కారు



డిక్కీలో ఉన్న బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగు కిందపడిపోవడం జరిగింది. ఇది గమనించకుండా కారులో జాతరకు వెళ్లిపోయిన బాధితుడు, తిరుగు ప్రయాణంలో తన కారు డిక్కీలో బ్యాగు కనిపించక పోయేసరికి, కంగారుపడి బాధితుడు ఇంటిలో కూడా వెతకగా ఇంటిలో కనిపించకపోయేసరికి కంగారుకు గురయ్యారు. ఎక్కడో రోడ్డు మార్గమధ్యలో పడిపోయినట్లుగా అనుమానించిన బాధితుడు శనివారం ఉదయం వేలేరు పోలీసులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన పోలీసులు ఎస్సై సురేష్ కుమార్ ఆధ్వర్యంలో, స్థానిక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించి. సదర్ రోడ్డుపై పడిపోయిన బంగారు ఆభరణాల బ్యాగును అక్కడే ఉన్న ఓ వ్యాపారి తీసుకున్నట్లుగా గుర్తించారు. అతని నుండి బంగారు ఆభరణాల బ్యాగ్ పోలీసులు స్వాధీనం.. చేసుకొని బాధిత దంపతులకు అందజేసారు. పోయిన బ్యాగ్ కోసం వేగంగా స్పందించి తిరిగి అందజేసిన వేలేరు పోలీసులకు భాదితులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ముప్పై వేల ఆర్థిక సహాయం అందజేత

**దాత్రుత్వం చాటుకున్న అల్లమనేని మోహన్ రావు**

*వర్ధన్నపేట/ వరంగల్ జనవరి 31 ప్రభాతవార్త*

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ముప్పై వేల ఆర్థిక సహాయంను అందజేసి దాత్రుత్వం చాటుకున్నాడు ఓ సామాజిక వేత్త.



వర్ధన్నపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మోలిక సదుపాయాల కల్పన కోసం 30 వేల రూపాయలను కళాశాల ప్రిన్సిపాల్ జి.పోషయ్య కు అందజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని వారికి కళాశాలలో కనీస అవసరాలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఆర్థిక సహాయం అందించిన్నట్లు దాత అల్లమనేని మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వాస్తవ్యులు పూజారి రఘు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగారంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన

*బయ్యారం,జనవరి31,ప్రభాతవార్త:*

బయ్యారం మండలంలోని సింగారం గ్రామ నూతన గ్రామ పంచాయతి భవనానికి సర్పంచ్ సపావత్ సరస్వతిరాందాస్‌నాయక్ సమక్షంలో శనివారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పావని, ఉప సర్పంచ్ చుంచు మమత, వార్డు సభ్యులు అనిల్, మనీషా, లాల్యానాయక్, అనూష, భద్రునాయక్, సరిత, పంచాయతీ స్థల దాత బానోత్ బావ్‌సింగ్‌నాయక్, గ్రామపార్టీ అధ్యక్షులు రవినాయక్, సీతారాములు, రవి, వెంకన్న, సాయికిరణ్, మహేష్, అమర్‌సింగ్, మహేష్, రాంకీ, వెంకటేష్, శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## గ్రామీణ క్రీడాకారుల ప్రతిభకు సీఎం కప్ క్రీడలు దోహదపడుతాయి

*బయ్యారం,జనవరి31,ప్రభాతవార్త:*

సీఎం కప్ క్రీడాపోటీలు గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడుతాయని బయ్యారం సర్పంచ్



శాంతికిషన్‌నాయక్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సీఎం కప్ క్రీడాపోటీలను సర్పంచ్ ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారు సీఎం కప్ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి మండలానికి గుర్తింపు తీసుకరావాలన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రభుత్వం తగిన ప్రోత్సహం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దేవేంద్రచారి, ఇంచార్జ్ పీ.డి అరుణ, రామయ్య, వాలునాయక్, కవిత, రవీందర్, నారాయణ, సూర్యనారాయణ, భవాని ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల్లో పోషకాహారం

*బయ్యారం,జనవరి31,ప్రభాతవార్త:*

బయ్యారం మండలకేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల్లో ఐసిడిఎస్ సమావేశానికి బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ లబ్ధిదారులకు తాజా కూరగాయాలు, ఆకు కూరలతో కూడిన పోషకాహారం ఇవ్వనున్నారన్నారు.



అందుకోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు, మూడేళ్ల పైబడిన ప్రీస్కూల్ పిల్లలకు సెంటర్‌లోనే బియ్యం, పప్పు కూరగాయాలతో వండిన పోషకాహారం ఇవ్వనున్నారన్నారు. వీటితో పాటు రోజుకు 200మిల్లీలీటర్ల పాలు, ఒక గ్రుడ్డు చొప్పున ఇవ్వనున్నారు. ఈ సదుపాయాలను బాలింతలు ఉపయోగించుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో అందరు బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

## జీవో 98 రద్దుకు దశలవారి ఆందోళన

*గార్ల,జనవరి31,ప్రభాతవార్త:*

జవో 98ని రద్దు పరిచేంత వరకు జలసాధన కమిటీ ఆధ్వర్యంలో దశల వారిగా ఆందోళనలు చేపడుతామని మున్నేరు జలసాధన కమిటీ కన్వీనర్ లక్ష్మణ్‌నాయక్ హెచ్చరించారు. శనివారం స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాత మున్నేరు ప్రాజెక్టు పున:నిర్మాణం చేసి గార్లను ఏడారిగా మార్చకుండా రైతులను, ప్రజలను కాపాడాలని కోరుతూ ఫిబ్రవరి 4న మండలవ్యాప్తంగా సుమారు 100మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో స్వచ్ఛందంగా రైతులు, యువతీ యువకులు, పార్టీలకతీతంగా అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కట్టబోయిన శ్రీనివాస్, సక్రునాయక్, కత్తి సత్యం, లాయర్ విశ్వ, జడ సత్యనారాయణ, వెంకన్న, రాధాకృష్ణ, ఈశ్వర్‌లింగం, రమేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు



నర్మెట, జనవరి 31 ప్రభాతవార్త :

వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని అతివేగం ప్రమాదకరమని ఎస్ఐ నైనాల నగేష్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువత దురాలవాట్లకు దూరంగా ఉంటూ బాధ్యతగా మెదులుకోవాలని అన్నారు సెల్ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని వ్యక్తిగత సమాచారం. ఇతరులతో పంచుకోరాదని బ్యాంకు వివరాలు గోప్యంగా ఉంచాలని తెలిపారు. హెల్మెట్ ధరించాలని డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్, కార్యదర్శి కందకట్ల శ్రీధర్, ఉపసర్పంచ్ కొ లే పాక స్వామీ, బిల్ కలెక్టర్ చిర వెంకట్రెడ్డి, పోలీస్ సిబ్బంది భాస్కర్, రాజు, రాము, వార్డు సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ స్మైల్‌లో 49మంది బాలకార్మికుల గుర్తింపు



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:

జనగామ డివిజన్ పరిధిలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దిశగా కీలక చర్యలు చేపట్టడం జరిగిందనీ అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక దాడుల సందర్భంగా మొత్తం 49 మంది బాల కార్మికులను గుర్తించి వారిని సురక్షితంగా బాల సంక్షేమ వ్యవస్థలోకి తీసుకురావడం జరిగిందనీ., బాల కార్మికులను పనిలో పెట్టుకున్న 13 మంది యజమానులపై చట్ట ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో పోలీస్ విభాగం, కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ యూనిట్, చైల్డ్ హెల్ప్ లైన్, స్కోప్ ఎన్జీవో, ఇతర సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు సమన్వయంతో పనిచేయాగా గుర్తించబడిన బాలలకు తక్షణ రక్షణ, కౌన్సిలింగ్, పునరావాస చర్యలు చేపట్టడంతో పాటు, వారిని తిరిగి విద్యలోకి తీసుకువచ్చే దిశగా అవసరమైన చర్యలు ప్రారంభించామని అధికారులు తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ ఒక సామాజిక నేరమని, పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. బాల కార్మికులపై సమాచారం ఉన్నట్లయితే ప్రజలు చైల్డ్ హెల్ప్ లైన్ – 1098 కు సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ తరహా ప్రత్యేక దాడులు భవిష్యత్తులో కొనసాగుతాయని, బాలల హక్కుల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు.

## అమ్మవార్లనూ దర్శనం చేసుకున్న ఎస్ ఐ.

.చిల్పూర్ జనవరి 31, ప్రభాత వార్త:

చిల్పూర్ మండల ఎస్ ఐ సిరిపురం నవీన్ కుమార్ దంపతులు శనివారం రోజున లింగంపల్లి మిని మేడారం శ్రీ సమ్మక్క సారక్క, అమ్మవార్లకు ఎత్తు బంగారం తో కుటుంబ సభ్యుల తో దైవ దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల ఎ ఎస్ ఐ డి.,ధనమ్మ, పెట్రో కానిస్టేబుల్ వీరన్న, జాతర ఈఓ వంశీ, జాతర చైర్మన్, కందకొల్లు శ్రీనివాస్, కందకొలు బాలరాజ్, రంజిత్,కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన రామలింగేశ్వర స్వామి మహోత్సవాలు

జనగామ టౌన్, జనవరి 31 ప్రభతవార్త



:శ్రీ రామలింగేశ్వర స్వామి వారి పుష్కర ప్రయుక్త మహా కుంభాభిషేక మహోత్సవం సందర్భంగా మొదటి రోజున శనివారం ఉదయం విగ్నేశ్వర పూజ, స్వస్తి వాచనము, రక్షాబంధనము అంకురా రోపణము, యాగశాల ప్రవేశము ద్వారా తోరణం, ధ్వజ కుంభారాధనలు, అగ్ని ప్రతిష్ట, ద్వజ రోహణము తదితర కార్యక్రమాలు నిర్వహించి తదుపరి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జనగామ బ్రహ్మశ్రీ అప్పయ్య శాస్త్రి కృష్ణమాచార్య సిద్ధాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ రామిని రాజేశ్వర్, ఉపాధ్యక్షులు మహంకాళి హరిశ్చంద గుప్తా, ప్రధాన కార్యదర్శి కోకల మల్లేశం, కోశాధికారి అయిత శ్రీనివాసులు, సభ్యులు అల్లాడి ప్రభాకర్, కాసం సురేష్, నాంపల్లి శ్రీనివాస్, బచ్చు రమేష్ అల్లాడి మహేశ్వర్ తదిరులు పాల్గొన్నారు.

## నామినేషన్ పరిశీలన ప్రక్రియ పర్యవేక్షించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న వార్డ్ మెంబర్స్ నామినేషన్ పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భముగా అందరు ఆర్వో లు నామినేషన్ పత్రాలనుక్షుణ్ణంగా పరిశీలించి అభ్యర్థులను ఖరారు చేయవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఎవరి నైనా రిజెక్ట్ చేస్తే రేపు ఆపిలేట్ అథారిటీ అయినా ఆర్డీవో ని సంప్రదించవలసిందిగా తెలిపారు.

## గ్రామ అభివృద్ధి ప్రధాన ఎ జెండా

నర్మెట్ట, జనవరి 31 ప్రభాతవార్త :

నర్మెట గ్రామ అభివృద్ధి ప్రధాన అజెండా అని, పార్టీలకతీతంగా ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్ అన్నారు. శనివారం తొలి గ్రామ సభ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సమస్యలను పంచాయతీ దృష్టికి తీసుకురావాలని, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ



సందర్భంగా సభకు హాజరైన ప్రజలు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా ఆయా అధికారులు మాట్లాడారు. ఉపాధి హామీ పనిని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, రైతులు వాణిజ్య పంటలు తోటల సాగుకు ముందుకు రావాలని, సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి నిరంతర విద్యుత్ సరఫరాకు సహకరించాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో కంద కట్ల శ్రీధర్, ఉపసర్పంచ్ కొలెపాక స్వామి, పి ఆర్ ఏ ఈ ప్రదీప్ కుమార్, ఏవో కర్ణాకర్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ బాలు నాయక్, లైన్మెన్ కిష్టయ్య, పంచాయతీ బిల్ కలెక్టర్ చిర్ర వెంకటరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిబ్బందికి శానిటేషన్ సామాగ్రి పంపిణీ చేశారు.

# జనగామ వార్త



## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి కింద దరఖాస్తుల ఆహ్వానం.

జనగామ టౌన్, జనవరి 31 ప్రభాతవార్త :

మార్చి 31 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువులకై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి డా. బి.విక్రమ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 202526 సంవత్సరానికి గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన /చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల జనగామ జిల్లాలోని అభ్యర్థులు మార్చి 31 లోపు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ప్రకటన ద్వారా తెలిపారు.

## నామినేషన్ల పరిశీలన ప్రక్రియపై గూగుల్ మీట్ సమన్వయంతో ఎన్నికలు నిర్వహించాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



మున్సిపల్ ఎన్నికలను అధికారులు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వన్ భాషా తెలిపారు. శనివారం అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ (ఎల్ బీ) తో కలిసి జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ ఆఫీసర్లు , మాస్టర్ ట్రైనర్ల తో గూగుల్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నామినేషన్ల పరిశీలన విధానం గురించి కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. నామినేషన్ల స్క్రూటినీ సమయంలో అనుసరించాల్సిన నియమాలు, ధ్రువపత్రాల పరిశీలన విధానం, అభ్యర్థుల అర్హతలు, రిజర్వేషన్ ప్రమాణాలు, చట్టపరమైన అంశాలపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి, ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా నిష్పాక్షికంగా ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. అలాగే స్క్రూటినీ ప్రక్రియలో ఏవైనా సందేహాలు వచ్చినపుడు వెంటనే ఉన్నతాధికారులతో సంప్రదించాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీల విజేతలు



జనగామ టౌన్, జనవరి 31 ప్రభాతవార్త :

రోడ్ రవాణా శాఖ వారు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలలో మొదటి రెండు స్థానాలలో జనగామ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ ధర్మ కంచ విద్యార్థులు విజేతలుగా నిలవడం గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో రవాణా శాఖ వారు నిర్వహించిన క్విజ్ పోటీలలో మొదటి స్థానంలో యం .సంయుక్త, ద్వితీయ స్థానంలో యం. మల్లికార్జున్ నిలిచారు. ఈ సందర్భముగా విజేతలైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా షేక్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి లో విజేతలు గా నిలిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు భూపతి, కరుణ, అనిత, శ్రీనివాసులు, చంద్రశేఖర్ రావు, చంద్రకళ, రత్నాకర్, లక్ష్మీ, లింగం, శేషుకుమార్, నరేందర్ గౌడ్, నిర్మల, ఉపేందర్ రెడ్డి, లలిత, విజయ్ కుమార్, ఉమాదేవి, తహెరా, ఆంజనేయులు, ఉమాదేవి, మంగ, మహేందర్, సృజన తదితరులు అభినందించారు.

# స్క్రూటినీ ప్రక్రియ పరిలించిన సాదారణ పరిశీలకులు

నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త

మునిసిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం నర్సంపేట మునిసిపాలిటీ కార్యాలయంలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు కిల్లు శివకుమార్ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల పరిశీలన ప్రక్రియలు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతున్నాయా అనే



అంశాలను అబ్జర్వర్ పరిశీలించారు. నామినేషన్ల స్క్రూటినీ సమయంలో పాటించాల్సిన విధివిధానాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. స్క్రూటినీ అన్ని నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ వ్యవహరించాలని, అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని అబ్జర్వర్ సూచించారు. అలాగే, ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ భాస్కర్, జిల్లా నోడల్ అధికారి నరసింహమూర్తి, ఎన్నికల అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌సీలో శ్రీనివాస్‌కు సన్మానం

నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి లోని తిరుమల తిరుపతి దేవస్థానం వారి అతి పెద్ద మహతి కళాక్షేత్రంలో శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ట్రస్టు ఆహ్వానం మేరకు శుక్రవారం హాజరైన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీఓ)ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్, వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ను కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజరాజేశ్వరి దేవి జ్ఞానపీఠం పీఠాధిపతి శ్రీ కోదండ రామాచార్యులు (మూర్తి స్వామి) ఆశీర్వాదించగా ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) రాష్ట్ర చైర్మన్ టి. సుబ్బారావు, శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ చైర్మన్ శ్రీపతి నరసింహయ్య లు డ్యాగల శ్రీనివాస్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా




డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ మానవుడు ఈ విశ్వం మీదకు వచ్చినప్పుడు ఏమీ తేలేదని పోయేటప్పుడు ఏమీ పట్టుకుని పోలేమని కావున మానవ జన్మ సాకారం కోసం ప్రతి ఒక్కరూ మానవ సేవయే మాధవ సేవగా ఏదో ఒక విధంగా సామాజిక సేవా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగు రాష్ట్రాల నుండి వచ్చిన సామాజిక సేవలు అందించిన సేవకులతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ టి. సుబ్బారావు తెలంగాణ స్టేట్ మహిళా వైస్ చైర్మన్ పి.వి సౌమ్య, జీహెచ్ఎంసి ఎక్సిక్యూటివ్ మెంబర్ భానుప్రసాద్ రెడ్డి, హన్మకొండ జిల్లా చైర్మన్ పద్మ మహిపాల్, ములుగు జిల్లా ఇంచార్జ్ యెట్టి శేఖర్, నర్సంపేట మండల కౌన్సిల్ మెంబర్ మారపాక రమేష్ లతో పాటు ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) సభ్యులు, శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# క్లీన్ ఛాలెంజ్ గా మద్ది మేడారం

**-జాతరపారిశుద్ధ కార్యక్రమంలో నిమగ్నమైన మల్టీపర్పస్ వర్కర్లు**

**-జాతరలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న అధికారులు**

నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త

గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న మద్ది మేడారం, టేకుల మేడారం, సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన వివిధ శాఖల అధికారులతో పాటు జాతర కమిటీ పాలకమండలి సర్పంచులు దీంతో ప్లాస్టిక్ రహిత జాతరగా తీర్చితేందుకు వీరంతా ఎంతో శ్రమించారు. అయినప్పటికీ ఎంతో కొంత ప్లాస్టిక్





జాతర ప్రాంగణంలో కనిపించక తప్పలేదు ఈ నేపథ్యంలో శనివారం ఉదయం నుండి ఆయా గ్రామాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు వారి మల్టీపర్పస్ వర్కర్ల సిబ్బంది ఈ రెండు జాతరలలో పారిశుద్ధ కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. ఈ రెండు జాతరలో సంబంధిత అధికారులు పోటీపడి క్లీన్ చాలెంజ్ తో పనులు చేపట్టారు. ముందుగా నాగరాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మద్ది మేడారం జాతరలోని ప్రాంగణంలో పడిన చెత్తను పూర్తిగా తొలగించి భక్తులు ఉపయోగించిన ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తొలగించి ముందు వరుసలో ఉన్నారు. ప్లాస్టిక్ వాటర్ ఖాళీ బాటిల్లు మద్యం ప్రియులు పడవేసిన కాళీ మందు సీసాలు సుమారు రెండున్నర ట్రాక్టర్ల సేకరించి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదంతో చక చక పనులు పూర్తి చేస్తున్నారు. పంట పొలాల్లో పడవేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను సైతం తొలగించి రైతులకు ఇబ్బంది లేకుండా పనులు చేపడుతున్నట్లు నల్లబెల్లి మండల ఇన్చార్జి ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు మండల పంచాయతీ అధికారి రవి లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ.. ఈ జాతర పారిశుద్ధ పనులను జిల్లా పంచాయతీ అధికారి కల్పన ఎప్పటికప్పుడు వాకప్ చేస్తూ అధికారులను ఆదేశిస్తున్నారని వారు పేర్కొన్నారు. జాతరలోని క్లీన్ అండ్ గ్రీన్ గా కనపడేలా జాతరను 4 సెక్టార్లుగా విభజించి నానఘట్టం 1,స్నాన ఘట్టం 2, స్నాన ఘట్టం 3 దేవాలయ



ప్రాంగణం 4. భాగాలుగా విభజించి స్థానిక పంచాయతీ కార్యదర్శి విష్ణు నిరంతర పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు ఎంపీ డబ్ల్యూ వర్కర్స్ ని అలర్ట్ గా ఉంచుతూ స్వచ్ఛ జాతరగా మద్ది మేడారంను తీర్చిదిద్దారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి విష్ణు తో పాటు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు శ్రావణ్,ప్రశాంత్, శ్రీకాంత్,రంజిత్, ధర్మేందర్,రాజు,ల తో పాటు మల్టీపర్పస్ వర్కర్ల జిల్లాస్థాయి, మండల స్థాయి, అధికారులు అభినందించారు. దీంతో మద్ది మేడారం టేకుల మేడారం జాతరలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా దిగ్విజయంగా పూర్తి చేసుకున్నామంటూ అన్ని శాఖల అధికారులు ఆనందం వ్యక్తం చేశారు.

# నర్సంపేట వార్త

## ఉత్తమ సేవలందించిన వారిని ఎన్నడు మరిచిపోలేమే



నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త

ఉత్తమ సేవలందించిన వారిని ఎన్నడు మరిచిపోలేమని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి పదవీ విరమణ సందర్భంగా నల్ల భారతి నేతృత్వంలో ప్రతినిధి బృందం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మహిళా అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ కమిషనర్ అనిత రామచంద్రన్, ఆర్‌జేడీ ఝాన్సీ రాణి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమను ఉద్దేశించి ప్రిన్సిపాల్ సెక్రటరీ అనిత మాట్లాడుతూ జయంతి వారి సర్వీస్‌లో ఉన్నతమైన సేవలు అందించారని కొనియాడారు. ఇకముందు కూడా వారి సలహాలు సూచనలు తీసుకుంటామని తెలిపారు. ఆర్‌జేడీ మాట్లాడుతూ పదవి విరమణ అనేది ఏ ఉద్యోగి కైనా సహజంగా వస్తుందని,పదవి విరమణ సమయంలో కూడా చాలా చురుకుగా పనిచేసి ఉత్తమ సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, ప్రధాన కార్యదర్శి జు. రమాతర, నర్సంపేట ప్రాజెక్టు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొర్రె రాధ,బత్తిని శిరీష, చెన్నారావుపేట మండల నాయకులు విజయలక్ష్మి, శౌరీలు, అంగన్వాడి నాయకులు పాల్గొన్నారు.

## జాతరలో గండిని పూడ్చిన సిబ్బంది

నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త



మండలంలోని నాగరాజు పల్లె శివారు మద్ది మేడారం జాతర సెక్టర్ 1 సమీపంలో పంట కాలువకు సంబంధించిన నీటి ప్రవాహం గండిపడడంతో జాతరలోకి నీటి ప్రవాహం పెరగడంతో గమనించిన సెక్టార్ 1 సూపర్వైజర్ రమేష్ యుద్ధ ప్రాతిపదికన పంటకాల్వ గండిని పంచాయతీ సిబ్బంది రైతుల సహకారంతో పూడ్చారు. దీంతో స్థానిక భక్తులు అధికారులను సిబ్బందిని అభినందించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పెద్ది స్వప్న

నెక్కొండ, జనవరి 31, ప్రభాతవార్త



సూరిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. వీరితో పాటు నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,సూరిపల్లి బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఇంచార్జ్ కారింగుల సురేష్,మాజీ వైస్ ఎంపీపీ దొనికల సారంగపాణి, నాయకులు కట్కూరి నరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గడ్డం రజిత సురేష్, ఉపసర్పంచ్ గాదుదుల రాజశేఖర్, మాజీ సర్పంచ్ మారంపల్లి కొమ్మాలు, మాజీ ఉపసర్పంచ్ దొమ్మటి పురుషోత్తం,గ్రామ కోఆప్షన్ సభ్యులు మోహన్ రెడ్డి,యాసారపు కుమారస్వామి, సింగారపు రంజిత్, మాతంగి అనిల్, మంగళపల్లి వెంకటేశ్వర్లు, కొలిపాక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతరలో సిరికొండ

మొగుళ్లపల్లి, జనవరి, ప్రభాత వార్త:



మండలంలోని ముల్కలపల్లిమొగుళ్లపల్లి గ్రామాల మధ్యన అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్కసారలమ్మ మినీ మేడారంలో శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదననా చారి శుక్రవారం రాత్రి సందర్శించి భక్తుల కోలాహాలం మధ్య వనదేవతలకు మొక్కులను సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతీ, సంప్రదాయాలకు, సామూహిక భక్తి శ్రద్ధలకు, చైతన్యానికి, సమష్టి ఆధ్యాత్మిక ప్రాభవానికి ప్రతీక మేడారం సమ్మక్కసారలమ్మ జాతర అని,కొనియాడారు. లక్షలాది భక్తుల మధ్య అమ్మవార్ల ప్రత్యేక దర్శన అనుభూతి జీవితంలో మరచిపోలేనిది సమ్మక్కసారలమ్మ అమ్మవార్ల దర్శన బాగ్యం శుక్రవారం రోజు నిండు పౌర్ణమి సాయంత్రం వేళ వారి దీవెనలు అందుకోవడం జరిగిందన్నారు. కోరిన కోర్కెలు తీర్చే ఆ వనదేవతల అమ్మవార్ల దీవెనలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల జీవితం కలగాలని ప్రార్థించారు. అనంతరం జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వ్యాపారస్తుల వద్దకు నేరుగా వెళ్లి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతర ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి చదువు అన్నారెడ్డి సిరికొండ మధుసూదనాచారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

## జనం నుండి వనం చేరిన వన దేవతలు

పూరేడు గుట్ట మినీ మేడారం జాతరకు లక్షకు పైగా భక్తులు. ..

జాతర నిర్వహణపై భక్తుల సంతృప్తి.



**చిట్యాల, జనవరి 31 ప్రభాతవార్త:** మండలంలోని వెంచరామి , కాల్వపల్లి గ్రామాల శివారు పూరేడు గుట్ట మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతంగా ముగిసింది. శనివారం సమ్మక్క సారలమ్మ లకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వన ప్రవేశం చేశారు. గత మూడు రోజులుగా గద్దెలపై కొలువుదీరిన అమ్మవార్లు భక్తుల మొక్కులు స్వీకరించి, జనం నుండి వన ప్రవేశం చేశారు. జాతరలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లు భక్తులకు ఎ లాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు. జాతరలో ఏర్పాటుచేసిన సౌకర్యాల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. జాతర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర కు లక్షకు పైగా భక్తులు వచ్చి అమ్మవార్లకు తమ మొక్కలు సమర్పించుకున్నట్లు చైర్మన్ స్వామి తెలిపారు. జాతర నిర్వహణకు సహకరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎస్సై శ్రావణ్ కుమార్, పోలీస్ సిబ్బంది, వైద్య బృందం, సర్పంచులు బుర్ర చంద్రకళ రవీందర్ , కాసు రామ కుమార్, పులి అంజిరెడ్డిలకు, మాజీ జెడ్పిటిసి లు పులి తిరుపతిరెడ్డి, గొర్రె సాగర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, వివిధ శాఖల అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు జాతర నిర్వహణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి..

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



**భూపాలపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:** మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి త్వరలో భూపాలపల్లికి రానున్నారని, వారి పర్యటనను భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవన్, నియోజకవర్గ మండలాల అధ్యక్షులతో కలిసి గణపురం మండలం చెల్పూరు గ్రామ శివారులోని కర్నాలకుంట చెరువు పక్కన ఉన్న ఖాళీ మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ నాయకులకు, పోలీసులకు పలు సూచనలు చేశారు. సభా వేదిక ఏర్పాటు, హెలీ ప్యాడ్, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లపై ఎమ్మెల్యే పోలీస్ అధికారులతో చర్చించారు.

## పదవి విరమణ చేస్తున్న అధికారికి ఘన సన్మానం..

భూపాలపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:



భూపాల్ పల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని ఐటీ డిపార్ట్మెంట్ అధికారిగా పదవి విరమణ కావిస్తున్న రజని కుమారి నీ ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి , కార్పోరేట్ జియం ఐటి బి. హరప్రసాద్ శాలువ తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ రజిని గారు క్రమశిక్షణ తో , ఐటీ డిపార్ట్మెంట్ ప్రోగ్రాంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా వేబిడ్జిలలో ఉన్న కంప్యూటర్లలో ఎలాంటి ఆటంకం జరగకుండా కోల్ డిస్పాచ్ ను సమర్థవంతంగా నిర్వహించడంలో తమ వంతు పాత్ర ఎంతో ఉంది అని జిఎం ఈ సందర్భంగా కొనియాడారు. రజిని కుమారి సింగరేణిలోకంపెనీ లొ 29 మే 1992 రోజున ఎక్స్టర్నల్ క్లర్కుగా అపాయింట్మెంట్ కావడం జరిగింది ,తధానంతరం 2007లో ప్రోగ్రామర్ ఐటి ఈ 2 గ్రేడు నందు ఆఫీసర్గా పదోన్నతి పొందడం జరిగింది. భూపాల్ పల్లిలో 2019 నుండి 2026 వరకు తను విధులు నిర్వహించడం జరిగిందని ఏరియా అధికార ప్రతినిధి మారుతి తెలిపారు. పదవి విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని ఈ సందర్భంగా జిఎం ఇతర అధికారులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఐడి జ్యోతి , వివిధ డిపార్ట్మెంట్ కి సంబంధించిన హెచ్ ఓ డి లు, ఏజెంట్లు , గని మేనేజర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో ఘనంగా క్రికెట్ జెర్సీల పంపిణీ..

-గంట రాంనారాయణ గౌడ్ స్మారకార్థం కాటారపు శేఖర్ ఔదార్యం

-పాల్గొన్న ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్

**మహాదేవపూర్, జనవరి 31, ప్రభాతవార్త** శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గంట రాంనారాయణ గౌడ్ స్మారకార్థం కాళేశ్వరం వైన్ షాప్ నిర్వాహకులు కాటారపు శేఖర్ శనివారం జెర్సీలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..క్రీడలు మానసిక దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. కాళేశ్వరం ప్రజలకు సర్పంచ్, ఆలయ చైర్మన్గా సేవలందించిన గంట రాంనాయణ గౌడ్ పేరుతో జెర్సీలు పంపిణీ



చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ్ర రాజబాబు గౌడ్, అమృతపు సారయ్య, క్రీడాకారులు, టోర్నీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.




## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మొగుళ్లపల్లి, జనవరి, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట పద్మశాలి సంఘం మొగుళ్లపల్లి అధ్యక్షులు వెల్దండి చంద్రబోస్ గారి ఆధ్వర్యంలో శనివారం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ మరియు జిల్లా సహాయ కార్యదర్శి వంగ కుమారస్వామి హాజరై క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. పద్మశాలిలు గ్రామస్తాయిా నుండి మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఐకమత్యంతో ఉండాలని మన ఐక్యతే మన బలమని మన పద్మశాలిలు కూడా రాజకీయంగా ఎదగాలని మనం తలుసుకుంటే రాష్ట్ర రాజకీయాలకు కీలకంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండి సదానందం , రాజమోళి , మాసాని విద్యాసాగర్ , బైరి రమేష్ , సుధాకర్ , వెల్దండి అంకుశ్ , శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతర విజయవంతంగా ముగిసింది...

జాతర ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి చదువు అన్నారెడ్డి

జనంలో నుంచి వనంబాట పట్టిన అమ్మవార్లు



**మొగుళ్లపల్లి, జనవరి, ప్రభాత వార్త:** ఈనెల 28 నుంచి ప్రారంభమైన మినీ మేడారం జాతర విజయవంతంతో శనివారం ముగిసింది. 1లక్ష 50 వేళ మంది భక్తులు మినీ మేడారం జాతరను సంద ర్శించారు. ముల్కలపల్లి మొగుళ్లపల్లి గ్రామాల మధ్యన అత్యంత వైభవంగా ఇరు గామాల జాతర ఉత్సవ కమిటీ సభ్యుల సమన్వయం తో, మండల అధికారుల సహకారంతో, జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా..అన్ని సౌకర్యాలను కల్పించడంతో,భక్తులు తండోప తండాలుగా తరలివచ్చి అమ్మవార్లకు మొక్కులను సమర్పించారని జాతర ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి చదువు అన్నారెడ్డి తెలిపారు. అమ్మవార్లు జనంలో నుంచి వనంబాట పట్టడంతో,జాతర ముగిసిందని ఆయన తెలిపారు. జాతర విజయవంతంలో భాగస్వాములైన మండల అధికారులకు, జాతర ఉత్సవ కమిటీ సభ్యులకు, ఇరు గ్రామాల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్రంపేట శ్రీ సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే...

భూపాలపల్లి రూరల్, జనవరి 31, ప్రభాతవార్త:

భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామంలో జరుగుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతరలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, వన దేవతలను దర్శించుకుని మొక్కులను చెల్లించారు. వారికి జాతర కమిటీ నిర్వాహకులు, గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. గుర్రంపేట సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు



# ముగిసిన నామినేషన్‌ల స్క్రూటిని

## -మానుకోటలో భారీగా 127తిరస్కరణ

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నామినేషన్‌ల స్క్రూటినిలో భాగంగా మహబూబాబాద్‌లో భారీగా 127నామినేషన్‌లు తిరస్కరించబడ్డాయి. జిల్లాలో ఐదు మున్సిపాలిటి కేంద్రాలు ఉండగా మహబూబాబాద్‌లో మొత్తం 357నామినేషన్‌లు ఆయా పార్టీల నుండి దాఖలు కాగా స్క్రూటినిలో 127 తిరస్కరణ కాగా 230పోటీలో ఉన్నాయి. మరిపెడలో 15 వార్డులకు గాను 142నామినేషన్‌లు దాఖలు కాగా 3 నామినేషన్‌ల తిరస్కరణతో 139మంది బరిలో నిలిచారు. తొర్రూరు మున్సిపాలిటిలో 144నామినేషన్‌లకు గాను స్క్రూటినిలో నామినేషన్‌లు తిరస్కరణ కాకపోవడంతో మొత్తం 144మంది బరిలో నిలిచారు. డోర్నకల్‌లో 143నామినేషన్‌లు దాఖలు కాగా స్క్రూటినిలో నామినేషన్‌లు తిరస్మరణ కాకపోవడంతో మొత్తం 143మంది పోటీలో నిలిచారు.




కేసముద్రంలో 167నామినేషన్‌లు దాఖలు కాగా స్క్రూటినిలో 44 తిరస్కరణ కాగా 123మంది బరిలో నిలిచారు. కాగా మహబూబాబాద్ మున్సిపాలిటిలో 127నామినేషన్‌లు తిరస్కరణ కావడం చర్చనీయాంశమైంది. ప్రస్తుతం ఉన్న అభ్యర్థులు ఫిబ్రవరి 3న ఎంతమంది విత్‌డ్రా చేసుకుంటారో ఎంతమంది పోటీలో నిలబడుతారో వేచిచూడాల్సిందే.

# ముగిసిన ప్రకృతి వ్యవసాయ శిక్షణ

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి31,ప్రభాతవార్త:

శ్రీకొండ లక్ష్మణ్ తెలంగాణ విశ్వ విద్యాలయం, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర



ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన జాతీయ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ కార్యక్రమం కింద ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ మల్యాల ఉద్యాన పరిశోధన కేంద్రంలో విజయవంతంగా పూర్తి అయింది. ఉద్యాన శాస్త్రవేత్త అడ్లూరి ప్రశాంత్‌కుమార్, హెడ్ జెవిఆర్ ఉద్యాన పరిశోధన స్థానం అధ్యక్షతన నిర్వహించిన శిక్షణలో జిల్లా వ్యవసాయ అధికారి సరిత పాల్గొని మాట్లాడుతూ ఐదు రోజుల కార్యక్రమంలో కృషి సఖిల పాత్రని గుర్తుచేస్తూ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కెవికె శాస్త్రవేత్త సుహాసిని, వ్యవసాయ అధికారులు జైపాల్‌రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు ప్రకృతి వ్యవసాయం అధునాతన పద్ధతుల గురించి శిక్షణ అందించారు. ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో పఆల్గొన్న కృషి సఖిలు శిక్షణను సద్వినియోగం చేసుకొని రైతుల్లో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం శిక్షణను పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

## బాలల సదనాలను సందర్శించిన జడ్జి

మహబూబాబాద్ టౌన్,జనవరి31,ప్రభాతవార్త:



జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శాలిని షాకేల్లి శనివారం జిల్లాలోని బాలల సదనాలను సందర్శించారు. బాలల సదనంలో 28బాలికలు, బాలుర సదనంలో 30మంది బాలురు ఉండగా వారిని సౌకర్యాలను సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్‌జైల్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా న్యాయవాదులు లేని వారు ఉచిత న్యాయ సహాయం కోసం జిల్లా న్యాయసేవాధికార సంస్థ తరుపున ప్రతివారం కారాగార సందర్శనకు వస్తున్న అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్‌కృష్ణను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఏఈకి వినతి

బయ్యారం,జనవరి31,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని జగ్గుతండా పంచాయతీ పరి ధిలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివార జగ్గు తండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ, ఉపసర్పంచ్ గుంజ వీర స్వామిలు మండల విద్యుత్ ఏఈ సుమన్‌ని కలిసి సమస్యలు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఏఈ గ్రామపంచాయతీలో విద్యుత్ సమస్యల పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఏఈ సుమన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

## పీడిత శ్రామిక వర్గాల ఉద్యమ శిఖరం గద్దర్

### -గుగులోతు కిషన్‌నాయక్

మహబూబాబాద్ టౌన్,జనవరి31,ప్రభాతవార్త:



పీడిత శ్రామిక వర్గాల ఉద్యమ శిఖరం గద్దర్ అని గిరిజన సామాజిక చైతన్య వేధిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. శనివారం గద్దర్ 78వ జయంతిని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో దోపిడికి గురవుతున్న పీడిత శ్రామిక వర్గాల కోసం తన ఆట, పాటతో కాలికి గజ్జె కట్టి గొంగళితో అనేక రాష్ట్రాలు తిరిగి రాజ్యాంగంలోని హక్కుల కోసం, చట్టాల అమలు కోసం అణగారిన వర్గాల ప్రజల పక్షాన వేలాదిమంది యువతను చైతన్యపరిచి ప్రజా పోరాటాన్ని గద్దర్ తన తుది శ్వాస వరకు ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప శ్రామిక విప్లవ స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిటి భద్యనాయక్, సామ పాపయ్య, దుడ్డెల రామ్మూర్తి, గణేష్, రాకేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలంపాట

మహబూబాబాద్ క్రైమ్,జనవరి31,ప్రభాతవార్త:

సారాయి, బెల్లం సరఫరా చేస్తూ వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వరంగల్ డిప్యూటి కమిషనర్ అంజన్‌రావు, మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ ల ఆదేశాల మేరకు ఫిబ్రవరి 4న ఉదయం 11గంటలకు స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సీఐ జి.చిరంజీవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనే వారు ముందుగా వాహనాలను చూసుకొని వాహన ధరలో 50శాతం డిపాజిట్ చేయాలన్నారు. వేలంలో వాహనం వచ్చిన తర్వాత వాహనం తీసుకొని యెడల వారి డిపాజిట్ జప్తు చేయడం జరుగుతుందన్నారు. వేలంపాటలో పాల్గొని వాహనం రాకుంటే డిపాజిట్ తిరిగి ఇవ్వబడదన్నారు. వేలంపాటకు జనవరి 31 నుండి ఫిబ్రవరి 4ఉదయం 9గంటల వరకు ధరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. వేలంపాటలో వాహనం తీసుకున్న వారు అదేరోజు మొత్తం డబ్బు జీఎస్టితో కలసి చెల్లించాలన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## క్రీడలు మానసికొల్లాసానికి దొహదపడుతాయి

బయ్యారం,జనవరి31,ప్రభాతవార్త:



క్రీడలు మానసికొల్లాసానికి దొహదపడుతాయని బయ్యారం తహశిల్దారు నాగరాజు అన్నారు. మండలంలోని కొత్తపేటలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ ప్రవీణ్‌నాయక్‌తో కలసి టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ క్రీడల ద్వారా స్నేహబావం పెంపొందుతుందన్నారు. సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ఆడి గెలుపొటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావి వీరభద్రం, కారుబోతుల రామ్మూర్తి, సురేష్, రాంబాబు, శ్రీను, స్వరూప, కిషన్, నాగమ్మ, మదన్, దుర్గారావు, రఘుపతి, ప్రశాంత్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహా రుద్రాభిషేకం

గార్ల,జనవరి31,ప్రభాతవార్త:



మండలంలోని రాజ్యాతండా(చాంప్లతండ)గ్రామంలో స్వయంబుగా వెలసిన శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామికి మహా రుద్రాభిషేకం నిష్టగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రాణప్రతిష్ట, ఆలయ నిర్మాణం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని తీరొక్క పూలు, రంగు రంగుల అలంకరణ విద్యుత్ దీపాలతో ఘనంగా అలంకరించారు. శనివారం వేద పండితులు రామాయణం రామాయణం రామాచార్యులు బృందంచే స్వామివారికి, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. వేదపండితుల బృందం మహారుద్రాభిషేకం భక్తిశ్రద్ధలతో నిష్టగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ధరావత్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఏటా వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మహారుద్రాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు శంకర్, లస్కర్, అమర్‌సింగ్, గోపి, శ్రీను, మదన్, బీటినాయక్, మోహన్, ప్రవీణ్, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ మండలస్థాయి పోటీలు ప్రారంభం

చిన్నగూడూరు,జనవరి31,ప్రభాతవార్త:

మండలంలో జరుగుతున్న సీఎం కప్ క్రీడలను శనివారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఎంపీడీవో సుజాత ఎస్సై ప్రవీణ్ కుమార్ క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నతస్థాయిలో రాణించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రజిని, పిడి జక్కి నాగేశ్వర్, సర్పంచ్ బత్తెం రమేష్, నగేష్, బిక్కునాయక్, శేఖర్, మురళి, అనిల్, ఉప్పలయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు. సీఎం క్రీడల్లో ఎంపికైన విద్యార్థులు నియోజకవర్గస్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలి...

## పేదలకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వం....

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...

*తొర్రూరు జనవరి 31 ప్రభాతవార్త*

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని పేదలకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం డివిజన్ కేంద్రంలోని 1, 2 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులు తూనం శ్రావణ్ కుమార్,తాళ్లపెల్లి శ్రీలత రమేష్ గౌడ్ లను గెలిపించాలని కోరుతూ నిర్వహించిన రోడ్ షోలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఇన్చార్జిలు టిపిసిసి ఉపాధ్యక్షులు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి లతో కలిసి మంత్రి మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం, రేషన్ కార్డులు అందించామని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు కట్టించి చూపించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించి పేదలకు అండగా నిలిచామని తెలిపారు.ప్రతి ఏప్రిల్ లో మరో విడతలో ఇండ్లు అందిస్తామన్నారు.రేవంత్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వంటి స్ట్రాంగ్ పిల్లర్ల వంటి నాయకులు ఏడుగురు ఉన్నారని, ఒక్కొక్కరు కథానాయకులుగా మారి మునిసిపాలిటీలను గెలిపించుకుంటామన్నారు. తొర్రూరు అభివృద్ధికి 15 కోట్లు మంజూరయ్యాయని, మరో రూ. 25 కోట్లు మంజూరు చేస్తామన్నారు. గతంలో మునిసిపాలిటీలో కాంగ్రెస్ కౌన్సిలర్లు గెలిస్తే ఆ వార్డుల్లో ఒక్క రూపాయి గత ప్రభుత్వం విదిల్చలేదని తెలిపారు. తొర్రూరును దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని తెలిపారు. తన నియోజకవర్గంలో ఏదులాపురం ఏ విధంగా అభివృద్ధి అయిందో అదే మాదిరి తొర్రూరును అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, సిపిఐ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హనుమ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ముఖ్య నాయకులు, వివిధ వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలపాలిట వరం సిఎం సహాయనిధి :

## సర్పంచ్ చైతన్య

*నెల్లికుదురు,జనవరి 31,ప్రభాతవార్త*

పేదలపాలిటవరం సిఎం సహాయనిధి పథకమని మండలంలోని మునిగలవీడు గ్రామసర్పంచ్ బెల్లంకొండ చైతన్య అన్నారు.ఎమ్మెల్యే డా.మురళీనాయక్ ఆదేశాల మేరకు శనివారం మునిగలవీడు గ్రామంలో గ్రామసర్పంచ్ చైతన్య చేతుల మీదుగా గ్రామానికి చెందిన సిఎం సహాయనిధి పథకం లబ్దిదారులు ఉగ్గ రాణివెంకన్న,దుస్స రాధమ్మలింగయ్య దంపతులకు రూ.53వేల విలువైన చెక్కులను అందచేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ......సిఎం సహాయనిధి పథకం(సిఎంఆర్ఎఫ్) అనేది ఆరోగ్య శ్రీ పథకం కింద వర్తించని,ఖరీదైన వైద్యం ప్రాణాంతక వ్యాదులు,శస్త్ర చికిత్సల వంటివాటికి ప్రజాప్రతినిధుల సిపారస్‌తో లబ్దిదారులకు అందచేసె ఆర్థిక సహాయ పథకమన్నారు.స్దానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే డా.మురళీనాయక్ ప్రత్యేకచొరువతో ఇప్పటికే గ్రామంలో అనేకమందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేసి ఆదుకుంటున్న మనస్సున్న జనహృదయనేత ఎమ్మెల్యే డా.మురళీనాయక్ అనికొనియాడారు.ప్రభుత్వ పరంగా గ్రామప్రజలకు వచ్చే సంక్షేమాలను పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేయడమే సర్పంచ్‌గా నా లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గిరిగాని ప్రవీణ్‌కుమార్,ఐత వెంకటలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లికొండ నాగరాజు,తుప్పతూరి రాజు,గుంటూరి శ్రీనివాస్,అనంతరెడ్డి,కొలిపాక వెంకన్న,బైస రాజశేఖర్,దేశబోయిన రాములు,ఇసంపలిన్ల చంద్రయ్య,సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అందుబాటులో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్

## జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్

*ధర్మసాగర్ జనవరి 31( ప్రభాతవార్త ):*

యూరియా కోసం రైతులకు ఉపయోగపడే విధంగా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ అందుబాటులోకి వచ్చిందని హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ శనివారం తెలిపారు.యూరియా కోసం గూగుల్ ప్లే స్టోర్ లో అందుబాటులో ఉన్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని రైతులు తమ అవసరాలకు అనుగుణంగా యూరియాను బుక్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా సంబంధిత డీలర్ వద్ద 24 గంటల్లోపు కొనుగోలు చేసుకునే వెసులు బాటును కల్పిస్తూ తెలంగాణ వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేసిందన్నారు. నిర్ణీత సమయంలో కొనుగోలు చేయని యెడల బుకింగ్ ఆటోమెటిగ్గా రద్దు అవుతుందన్నారు.యూరియా కోసం ఆన్లైన్ బుకింగ్ చేసుకునేందుకు పట్టా భూమి యజమానులు ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాదారు నాన్ పట్టా/ ఎన్డీఎస్ రైతులు కౌలు రైతులు ఇందుకు అర్హులు అని తెలిపారు.యూరియా బుకింగ్ చేసుకున్న వివరాలు పట్టాదారు పాసు బుక్కుకు లింక్ అయిన మొబైల్ నెంబర్ కు ఓటిపి వస్తుందన్నారు. యూరియా బుక్ చేసుకోవడానికి ఫర్టిలైజర్ డీలర్/ కొనుగోలు కేంద్రానికి రైతులు తమ వెంట బుకింగ్ ఐడి తో పాటు ఆధార్ కార్డు తీసుకువెళ్లాలని



ం ై తే ు లకు ే ు నూచించారు. క్యూలైన్ విధానానికి స్వస్తి పలికే విధంగా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులు తమకు కావాల్సిన యూరియాను సంబంధిత డీలర్స్ వద్ద కొనుగోలు చేయాల్సిందిగా పేర్కొన్నారు.ఎటువంటి దళారులను నమ్మొద్దని పంపిణీలో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు సంబంధిత వ్యవసాయ అధికారి లేదా 8977756348 ఫోన్ నెంబర్ ని సంప్రదించాలని రైతులను కోరారు. జిల్లాలో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లాంఛనంగా ప్రారంభం కాగా క్షేత్రస్థాయిలో దాని అమలు తీరును పరిశీలించేందుకు జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ ధర్మసాగర్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గ్రోమోర్ సెంటర్ లను సందర్శించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజేష్ టెక్నికల్ ఏవో కమలాకర్,పాల్గొన్నారు.

# కేయూ రాజనీతి శాస్త్ర సెమినార్ కు ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి..

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 31 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "భారతదేశంలో ప్రజాకర్షక విధానాలు "అనే అంశం పై ఫిబ్రవరి 16, 17 తేదీలలో కేయూ సెట్ హాల్ లో జరిగే జాతీయస్థాయి సెమినార్ కు ముఖ్య అతిథిగా రావాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి ని కలిసి ఆహ్వానించారు బాలకిష్టా రెడ్డి స్పందిస్తూ కచ్చితంగా జాతీయ సెమినార్ కు హాజరవుతానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.సంకినేని వెంకటయ్య డా. జి. కృష్ణయ్య, డా.సత్యనారాయణ, డా. నాగరాజు, అంకెల శంకర్ లు పాల్గొన్నారు

# తొర్రూరు వార్త

# ఈనెల 2 న సీఎం కప్ మండల స్థాయి ఎంపికలు

## సమీక్షా సమావేశంలో ఎంపీడీవో పార్థసారది

*; ఇనుగుర్తి, జనవరి 31, ప్రభాతవార్త:*

గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సీఎం కప్ మండల స్థాయి సెలక్షన్లు ఫిబ్రవరి 2న ఇనుగుర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బండారు పార్థసారథి తెలిపారు. శనివారం ఎంపీడీవో ఛాంబర్ లో ఇనుగుర్తి,



కోమటిపల్లి ఫిజికల్ డైరెక్టర్లు తాళ్ల ప్రణయ్, మధుకర్ లతో సంబంధిత సీఎం కప్ క్రీడల నిర్వహణపై సమీక్షా సమావేశం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఎంపీడీవో మాట్లాడుతూ.. అథ్లెటిక్స్,కబడ్డి, ఖోఖో, వాలీబాల్ విభాగాల్లో ఎంపికలు జరుగుతాయన్నారు. క్రీడలను ఇనుగుర్తి జెడ్పిహెచ్ఎస్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో నిర్వహించిన గ్రామీణ స్థాయి క్రీడా పోటీలలో ఎంపికైన క్రీడాకారులు సంబంధిత మండల స్థాయి సెలక్షన్లకు హాజరుకావాలన్నారు. వచ్చేప్పుడు ప్రతి క్రీడాకారుడు రిజిస్ట్రేషన్ ఫారం, ఆధార్ కార్డు తీసుకొని రావాలని సూచించారు. మండల స్థాయి క్రీడల్లో ఎంపికైన వారు అనంతరం నిర్వహించే పోటీలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంటుందని చెప్పారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల యువతీ యువకులు,విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కొట్టం రాము ఉన్నారు.

# సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న చల్లా దంపతులు

*ఆత్మకూరు, ప్రభాతవార్త జనవరి 31*

ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్‌లో నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్క-సారలమ్మ మహా జాతర సందర్భంగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి దంపతులు కుటుంబసమేతంగా అమ్మవార్లను దర్శించు కున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని అమ్మవార్లను మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# ముగిసిన వట్టెవాగు జాతర

## దేవతల తిరుగు పయనం

## 4న తిరుగువారం పండుగ

*గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త*

నాలుగు రోజుల పాటు ఘనంగా నిర్వహించిన మండలంలోని వట్టెవాగు సమ్మక్క, సారలమ్మ మహాజాతర శనివారం నాటితో ముగిసింది. మేడారం మహాజాతర నేపథ్యంలో అవే తేదీల్లో వట్టెవాగు జాగర కూడా నిర్వహించారు. జాతర ప్రారంభ సూచకంగా జనవరి 21న నిర్వహించిన మండేమెలుగుడు పండుగ నాటి నుండి భక్తులు జాతరకు రావడం ప్రారంభించారు. తొలుత భక్తుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ అదే నెల 28 నుండి జాతర ప్రారంభం కాగా భక్తుల తాకిడి ఒక్కసారిగా పెరిగింది. జాతర నిర్వహణలో భాగంగా మట్టెవాడ నుండి సారలమ్మ, జగన్నాయకులగూడెం నుండి పగిడిద్దరాజు, కొమురంభీం నుండి గోవిందరాజులు, కొత్తగూడ మండలం గోపాలపురం నుండి నాగులమ్మ, బయ్యారం మండలం గొరిమెళ్ల నుండి జంపన్న దేవతలను తొలిరోజు గద్దెకు తరలించగా ఆ తెల్లవారి సూర్యునిగుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దెకు తరలించారు. ఆ రెండు రోజులు కూడా భక్తుల రద్దీ క్రమంగా పెరుగుతూ రాగా సమ్మక్క ఆగమనం తర్వాత పూర్తిస్థాయిలో వనదేవతలు గద్దెలపై కొలువుదీరిన క్రమంలో ఆ నెల 30న వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దెత్తున తరలివచ్చి దేవతలను దర్శించుకున్నారు. అదే రాత్రి వరకు జాతర ప్రాంగణం దాదాపు ఖాళీ కాగా శనివారం ఉదయం నుండి భక్తుల రాక స్వల్పంగా మారింది. ఇక శనివారం మధ్యాహ్నం తర్వాత ప్రధాన పూజారి దారం సిద్దు ఆధ్వర్యంలో జాతర పూజారులు, వడ్డెలు వనదేవతలను వన ప్రవేశానికి సిద్ధం చేసారు. సారలమ్మ, గోవిందరాజులు, పగిడిద్దరాజు, నాగులమ్మ, జంపన్నలను ఆయా గ్రామాలకు తరలించగా చివరగా సమ్మక్క తల్లిని తిరిగి సూర్యునిగుట్టకు చేర్చారు. ఆదివాసీ సాంప్రదాయ రీతిలో జాతర నిర్వహణలో పెనక, దారం, సిద్దబోయిన, తుర్స, సనప వంశీయులు మొత్తం 40 మంది వడ్డెలు, 40 మంది పూజారు భాగస్వాములయ్యారు. దేవతల రాక, గద్దెల చుట్టూ ప్రదిక్షణ సందర్భంగా రోప్ రక్షణ, గద్దెల వద్ద క్యూలైన్ల నిర్వహణ తదితర జాతర పనుల నిర్వహణ కొరకు పెద్దమొత్తంలో వలంటీర్లను ప్రత్యేక డ్రెస్‌కోడ్‌తో ఏర్పాటు చేసారు. పూజారులు, వడ్డెలు కూడా ప్రత్యేక వేషాధారణతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసారి ప్రభుత్వ నిధులతో కొన్ని అభివృద్ధి పనులు చేపట్టిన క్రమంలో గద్దెల ప్రాంగణం కొత్త కళ సంతరించుకుంది. అటవీశాఖ అభ్యంతరాల నేపథ్యంలో జాతర ప్రాంగణంలో విద్యుత్‌లైన్ ఏర్పాటుకు అవకాశం లేకపోవడంతో జనరేటర్ల సాయంతో లైట్లను ఏర్పాటు చేసారు. జాతర నిర్వహణ స్థలం విశాలంగా ఉండడం వల్ల జనరేటర్ సాయంతో ఏర్పాటు చేసిన లైటింగ్ సరిపోక ఇబ్బందులు తప్పలేదు. దీని వల్ల దుకాణదారులు కూడా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. గతంలో కన్నా ఈసారి జాతరకు వచ్చిన భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో జాతర ప్రాంగణంలో మద్యం, కోళ్ల అమ్మకాలు జోరుగా సాగాయి. ఇదే అదనుగా వీటిని అధికధరలకు విక్రయించడంతో భక్తులు నష్టపోక తప్పలేదు. సమ్మక్క, సారలమ్మ గద్దెలు భక్తులు కట్టిన ముడుపులతో నిండిపోగా బెల్లం బుట్టాలు, కొబ్బరి ముక్కలు కుప్పలుగా పడ్డాయి. ఇక గద్దెల వద్ద అభివృద్ధి పనులు చేపట్టిన క్రమంలో నిర్మించిన క్యూలైన్లు ఇరుకుగా ఉండడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. తల్లుల దర్శనం తర్వాత భక్తులు బయటకు వచ్చేందుకు వెనకవైపు నుండి కాకుండా ముందు వైపు నుండే ఎగ్జిట్ లైన్ ఏర్పాటు చేయడంతో విపరీతమైన తోపులాటలు జరిగాయి. ఈ వ్యవహారాన్ని వలంటీర్లు కూడా అంతగా పట్టించుకోకపోవడంతో అసహనానికి గురైన భక్తులు గ్రిల్స్ ఎక్కి లోనికి దూకాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక దశలో సిఐ, ఎస్ఐలు స్వయంగా లైన్ల వద్ద, గద్దెల వద్ద ఉండి రద్దీని నియంత్రించాల్సి వచ్చింది. నిర్వహణ కమిటీలో ఉన్నవారు కూడా పూజారులుగా తమ పాత్ర పోషించడంతో నిర్వాహకుల నుండి పట్టించుకునే వారు లేక పర్యవేక్షణ కరవైపోయిందని పలువురు వ్యాఖ్యానించారు. మూడు రోజుల పాటు జరిగిన జాతరలో భక్తులతో పాటు అధికారులు కూడా సందడి చేసారు. తహసిల్దార్ నాగభవాని, డిటి కోమలలు వడ్డెలతో కలిసి నృత్యాలు కూడా చేసారు.


జాతర నిర్వహణ రోజుల్లో డిఎస్పీ తిరుపతిరావు రెండు సార్లు జాతరను సందర్శించి పోలీసుల పర్యవేక్షణను పరిశీలించడంతో పాటు వనదేవతలను దర్శించుకున్నారు. జాతర అటవీ ప్రాంతంలో జరుగుతున్న క్రమంలో అటవీ అధికారులు కూడా జాతర ప్రాంగణంలో తమ విధులు నిర్వహించారు. గద్దెల సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో విధుల్లో ఉన్న సిబ్బంది అవసరమైన భక్తులకు తమ వైద్య సేవలందించారు. మొత్తానికి సమ్మక్క, సారలమ్మ మహాజాతర నిర్వహణ సందర్భంగా మూడు రోజుల పాటు వట్టెవాగు అటవీ ప్రాంతం జనారణ్యంగా మారిపోయింది. డోలు వాయిద్యాలు, పూనకాల కేకలు, గజ్జెల మోతలతో మారుమోగిపోయింది. నాలుగు రోజుల జాతర ముగియడంతో శనివారం సాయంత్రం కల్లా ఆ ప్రాంతమంతా తిరిగి నిర్మానుష్యమైపోయింది.

**ప్రత్యేకతగా నిలిచిన నాగుపాము:**

ఈసారి వట్టెవాగు జాతరలో నాగుపాము ప్రత్యక్షమైన తీరు ప్రత్యేకతను సంతరించుకుంది. జాతర ప్రారంభానికి ముందు జనవరి 21న నిర్వహించిన మండేమెలుగుడు పండుగ రోజు ఓ హుండీలో నాగు పాము ప్రత్యక్షం కాగా సమ్మక్క, సారలమ్మ దేవతలే గద్దెల ప్రాంగణానికి నాగదేవత రూపంలో వచ్చారని పూజారులు, వడ్డెలు మురిసిపోయారు. పూనకాలతో ఊగిపోయారు. మండేమెలుగుడు వేడుక అనంతరం హుండీలోని పామును తిరిగి అడవిలోకి సాగనంపారు. అలా వెళ్లిన నాగుపాము జాతర ప్రారంభమైన 28న దేవతలు గద్దెలకు చేరిన రోజున తిరిగి ప్రత్యక్షం కావడం నిర్వాహకులను, భక్తులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. గద్దెలపై పరుచుకొని ఉన్న వెదురు చెట్లపైకి ఎక్కి కొమ్మల మీద తిరుగాడుతూ పాము భక్తులకు కనిపించింది. జాతర ముగిసే శనివారం రోజు మళ్లీ ఆ నాగుపాము ఆ ప్రాంతంలో కనిపించలేదు.










## బెదిరింపులకు గురిచేస్తున్నారంటూ ఫిర్యాదు

*గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త*

కొందరు రెవెన్యూ ఉద్యోగులు తనను బెదిరింపులకు, వేధింపులకు గురిచేస్తున్నారంటూ గూడూరు శివారు కలకత్తతండాకు చెందిన వాంకుడోతు శ్రీనివాస్ జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్‌కు



ఫిర్యాదు చేసారు. ఈమేరకు శనివారం ఆయన హుసేన్‌నాయక్‌ను కలిసి ఫిర్యాదు పత్రం అందజేసారు. తండా శివారులో ఉన్న తన స్వంత వ్యవసాయభూమిలో మట్టిపోసుకోగా రాత్రి సమయంలో తన వద్దకు వచ్చిన ముగ్గురు రెవెన్యూ ఉద్యోగులు తనను బెదిరించారని ఫిర్యాదు పత్రంలో ఆరోపించారు. తెల్లవారి ఇదే విశయంపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళితేతనపైనే కేసు పెడతామన్నారని, తనను వేధింపులకు గురి చేస్తున్న వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ ఫిర్యాదు పత్రంలో విజ్ఞప్తి చేసారు.

## గుండంలో పశు వైద్య శిబిరం

*కొత్తగూడ, జనవరి 31, ప్రభాతవార్త*

మండలంలోని గుండం గ్రామంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరం



నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శ్రీకాంత్ రైతులతో మాట్లాడుతూ దూడలకు నెలకోసారి నట్టల మందు 6 నెలల వయస్సు వచ్చే వరకు త్రాగించాలన్నారు. కేవలం ఆడ దూడలు పుట్టే సెక్స్ సార్టెడ్ సెమెన్ అందుబాటులో ఉందని దీనిని రైతులు సద్వినియోగం చేసువాలని సూచించారు. పశు వైద్య శిబిరంలో 69 పశువులకు చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ షుగర్ లో సూపర్వైజర్ ఎండి జహంగీర్, గోపాలమిత్రులు బి.శివ, చినూరి. వెంకటేశ్వర్లు, యస్ సతీష్, రవికుమార్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వృద్ధుడు ఆత్మహత్య

*కేసముద్రం, జనవరి 31, ప్రభాతవార్త*

మండలంలోని కలవల గ్రామంలో గడ్డం ముత్తయ్య అనే వృద్ధుడు శనివారం ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందాడు. ముత్తయ్య గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ అది భరించలేక శనివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి వెనకాల గల బాత్రూంలో ఇనుప పైపుకి వైరు తాడుతో ఉరివేసుకొని చనిపోయినట్లు ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు. మృతుని భార్య గడ్డం ముత్తమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# తిరుగు ప్రయాణికుల జాతర

## భారీ ఏర్పాట్లు చేసిన ఆర్టీసీ ప్రైవేటు వాహనాల తో ట్రాఫిక్ జామ్

జనవరి 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:శనివారం మేడారంలో తిరుగు ప్రయాణికుల జాతర ఉదయం నుండి మొదలైంది. జాతర మొదలైన దగ్గర నుండి నేటి సాయంత్రం వరకు సుమారు రెండు కోట్ల జనాభా మేడారం సమ్మక్క, సారలమ్మ లను దర్శించుకున్నట్లు అంచనాలు తెలియజేస్తున్నాయి. మొత్తం మీద జాతర సందర్భంగా ఆర్టీసీ 4 వేల పైచిలుకు బస్సులతో భారీ ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి శ్రీ పథకం తో మహిళలు ఈసారి లక్షలాదిగా సమ్మక్క, సారమ్మ లను దర్శనం చేసుకున్నారు. సుమారు ఇప్పటివరకు ఆర్టీసీ బస్సులలో 20 లక్షల పైచిలుకు ప్రయాణించినట్లు అంచన. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా హన్మకొండలోని హయగ్రీవ చారి కాంపౌండ్, కాజీపేట స్టేడియం, వరంగల్ బస్టాండ్లలో మూడు పాయింట్ల తో పాటు గట్టమ్మ వద్ద, తాడ్వాయి, మేడారంలో భారీ ఏర్పాట్లు చేశారు. మేడారంలో ప్రత్యేకంగా ప్రయాణికులు ఎవరి గమ్యస్థానం వారు వెళ్లే విధంగా క్యూ లైన్స్ ఏర్పాటు చేశారు. క్యూలైన్లు అన్ని రూట్లో కలిపి తొమ్మిది కిలోమీటర్ల మేర మేడారంలో క్యూలోన్స్ కట్టడం జరిగింది. ఆర్టిసి ఎండి వై. నాగిరెడ్డి ఆదేశాల తో పాటు ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల సహకారంతో వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను తన శక్తియుక్తులతో క్రింది అధికారులకు, ఉద్యోగులకు జాతర ఏర్పాట్లపై శిక్షణనిస్తూ జాతర విజయవంతం చేయడానికి కృషి చేశారు. ప్రయాణికుల కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ప్రయాణికులకు మినరల్ వాటర్ సదుపాయం (ఆరో వాటర్), సమాచార కేంద్రం, మెడికల్ క్యాంపులు పెట్టి వైద్య సదుపాయం ఏర్పాటు చేశారు. మూత్రశాలలు, మరుగుదొడ్ల ఏర్పాటు, వాలంటీర్లు ఉండడానికి ఫీడింగ్ రూమ్స్, ప్రయాణికులు వేచి ఉండడానికి వెయిటింగ్ ఏరియా (ప్రత్యేక టెంట్లు) ఏర్పాటు చేయగా, ప్రభుత్వ సహకారంతో జాతరకు వెళ్లే చిన్న పిల్లలు తప్పిపోకుండా ఉండటానికి వారి చేతికి ట్యాగ్స్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈసారి అంచనాల కు మించి ఆర్టీసీ బస్సులలో ప్రయాణికులు ప్రయాణించారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి శ్రీ



పథకం తో అంచనాలు దాటిపోయాయి. కానీ ప్రైవేటు వాహనాల కు అనుమతి ఇవ్వడం, వీఐపీ పాసులు వాహనాలకు ఇవ్వడం తో ట్రాక్టర్లకు సైతం వెహికల్ పాస్ పెట్టుకొని ట్రాక్టర్లలో ప్రజలు ప్రయాణం చేయడంతో మరియు వీవీఐపీల తాకిడితో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. శనివారం ఉదయం తాడ్వాయి నుండి పస్రా వరకు సుమారు ఎనిమిది కిలోమీటర్ల మేర మరియు తాడ్వాయి నుండి మేడారం వరకు ఐదు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయినట్లు తెలుస్తుంది. ఏదిఏమైనా ఈసారి జాతర మంత్రి సీతక్క ఛాలెంజ్ గా తీసుకొని ప్రత్యేక శ్రద్ధతో భారీ ఏర్పాట్లు చేసింది . మేడారం లో సమ్మక్క సారలమ్మల గద్దెల ఆధునికరణ, రోడ్ల ఆధునీకరణ , జాతరలో ప్రత్యేక లైట్లు, కోయవారికి సంబంధించిన అనేక చిహ్నాలు తాడ్వాయి, మేడారం ప్రాంతంలో భారీ ఏర్పాట్లు చేశారు. నేటి సాయంత్రం వరకు



ఆర్టీసీ, ప్రైవేటు వాహనాలు ఇతర వాహనాల లో కలిపి మొత్తం రెండు కోట్ల జనాభా వచ్చినట్లు అంచనా. మరో పక్క ఆర్టీసీ సిబ్బంది రీజినల్ మేనేజర్ స్థాయి నుండి డిప్యూటీ రీజినల్ మేనేజర్లు, డిపో మేనేజర్ల వరకు, మరియు సూపర్వైజర్లు, ఏడీసీలు, డ్రైవర్లు, కండక్టర్లు, జాతర ప్రయాణికులను జాతరకు చేరవేయడం, మరియు తిరుగు ప్రయాణికులకు వారి గమ్యస్థానం చేరవేయడంలో నిద్రాహారాలు మాని ఎనలేని కృషి చేశారు. మార్గమధ్యంలో బస్సులు నిలిచిపోకుండా సాంకేతిక లోపం వస్తే తక్షణమే రిపేర్ చేయడానికి మెకానికులు మొబైల్ వాహనాలతో టీములుగా జాతర ఉన్నన్ని రోజులు తిరిగారు. ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది పోలీసు వారి సహకారంతో శాంతి భద్రత పర్యవేక్షణ, బస్సులు సీరియల్ గా వెళ్లే విధంగా ఎప్పటికప్పుడు ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శక్తివంచన లేకుండా కృషి చేశారు. ఆర్టీసీ రాష్ట్ర సెక్యూరిటీ అధికారులతో ఆర్టీసీ విజిలెన్స్, డిపో స్థాయి సెక్యూరిటీ ఉద్యోగుల వరకు జాతర మొత్తం విజయవంతం చేయడానికి ప్రత్యేక కృషి చేశారు.

# ఎలుకుర్తిలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సామాజిక సర్వే

**ధర్మసాగర్ జనవరి 31 (ప్రభాతవార్త ):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఎలుకుర్తి గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కోఎడ్ కేషన్ హనుమకొండ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం లో భాగంగా 6వ రోజున వాలంటీర్స్ గ్రామంలో ప్లే కార్డ్స్ చేతిలోపట్టుకొని నేటి బాలలే రేపటి పౌరులు పర్యావరణాన్ని కాపాడండి భవిష్యత్తుకు పునాది వేయండి ప్రకృతిని ప్రేమిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం ప్రార్థించే పెదాల కన్నా సేవ చేసే చేతులు మిన్న భూమి మన ఇల్లు దాని పచ్చగా పరిశుభ్రంగా ఉంచుకుందాం అని నినాదాలు చేస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గ్రామంలో వీధుల్లో తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు.ప్రతి ఇంటికి వెళ్లి యజమాని పేరు మరియు ఇంటి నెంబరు మరుగుదొడ్లు ఉన్నావా? లేవా?0 నుండి 6 సంవత్సరాల వయసు కలిగినటువంటి వారి సంఖ్య మరియు 6 నుండి 15 సంవత్సరాల వయసు వారు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలకు వెళ్తున్నారా లేదా అన్న వివరాలతో వాలంటీర్లు సామాజిక సర్వే చేపట్టారు. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో ఆరోగ్యశాఖ ఎలుకుర్తి సబ్ సెంటర్ కే.అంజమ్మ ఏఎన్ఎం ఈ కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ఏ విధంగా వస్తాయి వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పరిసరాలు ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలి నీరు నిల్వ ఉండడం వల్ల దోమల వ్యాప్తిచెందే విధానం గురించి వివరిస్తూ వర్షాకాలంలో నీరును వేడి చేసి కాచి వడబోసుకొని తాగాలన్నారు.గర్భిణీ స్త్రీలకు ఏ విధంగా ఉండాలి.వాళ్ళు తీసుకునేటువంటి జాగ్రత్తల గురించి తెలిపారు.నవజాత శిశువు మొదలుకొని 10 సంవత్సరాల వరకు పిల్లలకు వేసేటువంటి టీకాలు గురించి వివిధ స్థాయిలో ఏ టీకాలు వేయాలో చెప్పారు. ప్రాణాంతకమైన వ్యాధుల నుండి పిల్లలు ఎలా కాపాడుకోవాలో తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ రాజ్ కుమార్ కళాశాల అధ్యాపకులు ఎస్ దయాకర్ రాజుకుమార్ రమేష్ ఆశా కార్యకర్తలు మంజుల సుమలత పాల్గొన్నారు.

# యూ రిజిస్ట్రార్ గా ఆచార్య వి రామచంద్రం



**ఎడ్యుకేషన్ కేయు,జనవరి 31 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా ఆచార్య వి రామచంద్రం పదవీ కాలాన్ని మరో సంవత్సరం పొడిగిస్తూ కేయూ విసి ఆచార్య కే ప్రతాపరెడ్డి ఆదేశాల ఉత్తర్వులను అసిస్టెంట్ రిజిస్ట్రార్ పంజాల శ్రీధర్ జారీ చేశారు.

# కొత్తకొండ సమ్మక్క సారలమ్మ హుండీ లెక్కింపు

**భీమదేవరపల్లి: జనవరి 31 ( ప్రభాత వార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ సమ్మక్క సారలమ్మ ఉత్సవాలు ముగిసిన సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ కార్య నిర్వహణ అధికారి పి కిషన్ రావు ఆధ్వర్యంలో శనివారం హుండీ లెక్కింపు జరిగింది.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సమ్మక్క సార్లమ్మ ఆదాయం 1,00,898 రూపాయలు సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ లక్ష్మణ్ నాయక్ , కమిటీ సభ్యులు, సర్పంచ్ రామ రమేష్, నాయకులు పిడిశెట్టి కనకయ్య, సిద్ధమల్ల కృష్ణ, అంచురి సదానందం, పూదరి రవీందర్ ,బుర్ర రంజిత్, సిద్ధమల్ల వెంకటేష్, బుర్ర సమ్మయ్య , ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



**భీమదేవరపల్లి: జనవరి 31 (ప్రభాతవార్త)**

ప్రజా యుద్ధనౌక గద్దర్ 78వ జయంతి వేడుకలను హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో దళిత బహుజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక సమస్యల పరిష్కారం కోసం దోపిడి అణిచివేతకు గురైన వర్గాల ప్రజల గొంతుకై గద్దర్ తన జీవిత కాలమంతా పోరాడారని జెఏసి నాయకులు కొనియాడారు. ఉపా చట్టం తీసుకువచ్చి అణిచివేయాలని చూసిన నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి సమాజం ముందుకు వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, లక్ష్మారెడ్డి, సారయ్య, బిక్షపతి, వెంకటస్వామి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లకు కొత్త స్కీం



**ధర్మసాగర్ జనవరి 31 (ప్రభాతవార్త )**

:ముప్పారం గ్రామ పాలన సంస్కరణల్లో భాగంగా పంచాయతీ పాలకవర్గం మొండి బకాయిల పన్నుల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ చేపట్టింది.ఇంటి పన్ను నల్లా పన్నులు పాత బకాయిల వసూళ్ల కోసం 50 శాతం భారీ రాయితీ ప్రకటించింది. రాయితీ పై చెల్లించిన వారి కోసం డ్రా ద్వారా రూ 5 వేలు నగదు కూడా ప్రకటించింది.ఈ మేరకు శనివారం ముప్పారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ గుంటిపల్లి రేణుక పన్నుల వసూళ్ల పోస్టర్ కరపత్రం ఆవిష్కరించారు.ఫిబ్రవరి 1 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు బకాయిలు పూర్తిగా చెల్లించినవారికి 50 శాతం రాయితీ తో పాటు 20 వ తేదీన డ్రా ఉంటుందని డ్రాలో పేరు వచ్చిన వారికి రూ 5000 నగదు అందిస్తామని సర్పంచ్ రేణుక చెప్పారు. గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి సంస్కరణలతో పంచాయతీ ఆర్థిక పరిపుష్టి సాధిస్తుందని పేర్కొంటూ గ్రామ అభివృద్ధిలో భాగంగా ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలనీ కోరారు. కాగా గ్రామపంచాయతీ ప్రవేశపెట్టిన పన్నుల వసూళ్ల విధానానికి విశేష స్పందన లభిస్తుంది.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పంచాయతీ కార్యాలయానికి వచ్చి తమ బకాల వివరాలను తెలుసుకొని రాయితీపై చెల్లించేందుకు ముందుకు వస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విద్యుత్తు శాఖ బాధ్యులు తాళ్లపల్లి కుమారస్వామి మహిళా శిశు సంక్షేమ శాఖ బాధ్యులు ముందకృష్ణ వేణి గౌడ్ వైద్యారోగ్య శాఖ బాధ్యులు గోకల ప్రణీత సలీం నీటిపారుదల శాఖ బాధ్యులు వేములకొండ యాదగిరి గ్రామ కార్యదర్శి ఆకార సురేష్ సహ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జనం నుండి వనంలోకి వనదేవతలు

**భీమదేవరపల్లి: జనవరి 31 (ప్రభాత వార్త)**

భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ,కొత్తకొండ, ఎర్రబెల్లి గ్రామాలలో సమ్మక్క సారలమ్మ దేవతలు జనం నుండి వనంలోకి తరలివెళ్లారు.ఈ నెల28 తేదీన మొదలైన జాతర సారలమ్మ సమ్మక్క పగిడిద్దరాజు,గోవిందరాజు లతో సమ్మక్క సారలమ్మ జాతరలు పరిపూర్ణం అయ్యాయి.అనంతరం శనివారం సాయంత్రం కోయపూజారు ఆధ్వర్యం లో తిరిగి వానంలోకి వనదేవతలు ప్రవేశించారు.జనం మధ్యలో నాలుగు రోజులు ఉండి భక్తులకు కోరిన కోరికలు నెరవేర్చాలని సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్త జనం బెల్లం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు . ఈ కార్యక్రమంలో ముల్కనూర్ సమ్మక్క చైర్మన్ జక్కుల ఐలయ్య , కొత్తకొండ సమ్మక్క చైర్మన్ లక్ష్మణ్ నాయక్, కమిటీ సభ్యులు, ముల్కనూర్, కొత్తకొండ సర్పంచులు జాలి ప్రమోద్ రెడ్డి, సిద్దమల్ల రమరమేష్, ముల్కనూర్ ఎస్సై రాజు, నాయకులు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లుల ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలి



**కాజీపేట్ జనవరి31(ప్రభాత వార్త)**

కాజీపేట మండలం 44 డివిజన్ అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొనీ పర్యవేక్షి ంచి సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకున్న వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంతి ఐపిఎస్, కే.ఆర్ నాగరాజు, అనంతరం మాట్లాడుతూ సమ్మక్క సారక్క తల్లుల ఆశీస్సులతో వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మరింత అభివృద్ధి చెంది ప్రజలు సుభిక్షంగా జీవించాలని ఆశించారు. ఈ దర్శన కార్యక్రమంలో నీమ్మని.శేఖర్ రావు, 44 డివిజన్ అధ్యక్షులు కాంటెస్ట్ కార్పొరేటర్, రాజారపూ. స్వామి, జాతర కమిటీ చైర్మన్, కోడూరు. బిక్షపతి, కమిటీ కోశాధికారి, బైరి.నాగరాజు, సహాయక కోశాధికారి, బైరి.హరినాథ్,ధర్మకర్త, కాజీపేట మండలం అధ్యక్షులు, సారంపల్లి. శ్రీనివాసరెడ్డి.వరంగల్ జిల్లా జనరల్,సెక్రెటరీ.నక్క.కొమురెల్లి యాదవ్, 43 డివిజన్ అధ్యక్షులు, చింత.ప్రకాష్, బట్టుపల్లి గ్రామ అధ్యక్షులు, జక్కుల.సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నాగపురి.యుగేందర్, చీమల.రాజకుమార్,ధర్మకర్త, నాగపురి రాజన్న,ధర్మకర్త, సంపత్.ధర్మకర్త.కడిపికొండ ఇందిరమ్మ కాలనీ గ్రామ పార్టీ అధ్యక్షులు,సిలువేరు.కరుణాకార్,14 వ డివిజాన్ అధ్యక్షులు, రియాజ్.మహిళ ధర్మకర్తలు, జన్ను.రమ్య,మైదా.శ్రీవిద్య, నాగపురి.బిక్షపతి, మైదం.ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## దేవాదుల మూడో ఫేస్ పైప్‌లైన్‌పై మట్టి తరలింపు ప్రయత్నంఅడ్డుకున్న రైతు

**ధర్మసాగర్ జనవరి 31( ప్రభాతవార్త**



)హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో దేవాదుల మూడో ఫేస్ పైప్‌లైన్‌పై శనివారం అక్రమంగా మట్టి తరలించేందుకు ప్రయత్నం జరిగింది. పైప్‌లైన్‌పై మట్టి తీస్తుండటాన్ని గమనించిన ఓ రైతు వెంటనే అడ్డుకుని సంబంధిత శాఖ అధికారులకు సమాచారం అందించారు. అయితే అక్కడికి వచ్చిన దేవాదుల పైప్‌లైన్ ఉద్యోగి నిరక్ష ్యంగా వ్యవహరిస్తూ రైతు మాటలను పట్టించుకోకపోవడం స్థానికుల్లో ఆగ్రహానికి కారణమైంది. పైప్‌లైన్‌పై మట్టి తవ్వకాలు చేయడం వల్ల ఐదు రోజుల క్రితమే అక్కడ లీకేజీ ఏర్పడిన విషయం తెలిసినా, అధికారులు సరైన చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇలా నిరక్ష ్యంగా వ్యవహరించడం వల్ల భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశముందని వెంటనే పైప్‌లైన్ ప్రాంతంలో మట్టి తరలింపును నిలిపివేసి శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## భర్తను చంపిన కేసులో భార్య అరెస్టు

**మాడుగులపల్లి, జనవరి 31ప్రభాత వార్త**

అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని, భర్తను హతమార్చిన కేసులో భార్య, మేనల్లుడి ని అరెస్టు చేశారు. మిర్యాలగూడ డి ఎస్ పి రాజ శేఖర్ రాజు పర్యవేక్షణ లో, రూరల్ సీ ఐ, మాడుగులపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని సీత్యా తండా కు చెందిన, రామావత్ రవి తండ్రి లక్ష్మా (34) ను,గత మంగళవారం ఇంట్లో మృతుడి భార్య లక్షి ్మ, మేనల్లుడు గణేష్ లు కలసి హతమార్చినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు నిర్ధారణ కావడం తో శనివారం అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



## జనం నుంచి వనంలోకి సమ్మక్క సారలమ్మలు

**ఆత్మకూరు ప్రభాత వార్త జనవరి 31**



రెండో మేడారంగా ప్రసిద్ధిగాంచిన అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతర చివరి ఘట్టానికి చేరుకుంది. భక్తజన సందోహం మధ్య పూజారులు సంప్రదాయ రీతిలో సమ్మక్క సారలమ్మలకు బలిహరణ గావించి వన ప్రవేశం చేయించారు. డప్పు చప్పుళ్లు, బ్యాండ్ మేళాలతో అమ్మవార్ల వన ప్రవేశం ఘనంగా జరిగింది.వన ప్రవేశం తంతును తిలకించేందుకు జాతర ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. అమ్మవార్లకు పరిపరి దండాలు వేసి, మొక్కులు చెల్లిస్తూ భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. మూడు రోజుల పాటు అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు చివరి రోజైన శనివారం తండోపతండాలుగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇప్పటివరకు సుమారు 10 లక్షల మంది భక్తులు జాతరకు హాజరయ్యారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆదివారం కూడా భక్తులు దర్శనానికి వచ్చే అవకాశం ఉండటంతో హుండీలను తరలించకుండా గద్దెల వద్దనే ఉంచాలని అధికారులు నిర్ణయించారు.జాతరను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు, విధుల్లో పాల్గొన్న సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు ఎండోమెంట్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## నాలుగో రోజూ ఆగ్రంపహాడ్ జాతరలో భక్తజన సంద్రం

**పర్యవేక్షి స్తున్న అధికారులు**

**ఆత్మకూరు, ప్రభాతవార్త జనవరి 31**





సమ్మక్క తల్లి జన్మస్థలమైన ఆగ్రంపహాడ్‌లో జరుగుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర నాలుగో రోజూ భక్తజనంతో కిటకిటలాడింది. శనివారం కూడా అనేక మంది భక్తులు తల్లుల దర్శనానికి పోటెత్తారు. మేడారం జాతరకు వెళ్లి వచ్చిన భక్తులు సైతం నేరుగా ఆగ్రంపహాడ్‌కు చేరుకోవడంతో జాతర ప్రాంగణం మినీ మేడారంలా మారింది.తల్లుల జన్మస్థలం కావడంతో భక్తుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుండగా, భక్తులు బస్సులు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, ఎడ్లబండ్లలో తరలివచ్చారు. నిలువెత్తు బంగారం, ఒడిబియ్యం, పిల్లాపాపలతో తల్లుల చెంతకు చేరుకున్న భక్తులతో ఆగ్రంపహాడ్ హోరెత్తింది.జాతరను సజావుగా నిర్వహించేందుకు స్థానిక అధికారులు తహసిల్దార్ ఎన్. జగన్మోహన్ రెడ్డి, జాతర ఈవో అద్దంకి నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, జాతర చైర్మన్ వంచ రంగారెడ్డి, జాతర డైరెక్టర్లు కాడబోయిన రాజ్‌కుమార్ (బీరయ్య), సర్పంచులు ముద్దం సాంబయ్యతో పాటు పోలీసు బృందం నిరంతరం పర్యవేక్షి స్తూ భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు.

## కుటుంబ సమేతంగా మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ అమ్మవార్లను,దర్శించుకుత్నెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్,చైర్మెన్,జంగా. రాఘవరెడ్డి.



**కాజీపేట్ జనవరి31(ప్రభాత వార్త)**

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరలలో ఒకటి, దీనిని గిరిజన సాంస్కృతిక,వారసత్వంగా భావిస్తారు. మేడారం సమ్మక్కసారలమ్మల జాతరలో వెదురు కర్రలేదైవాలుగా.గద్దెలే,గర్భగుడులుగా కొలిసే దేవతలను మేడారం సమ్మక్కసారలమ్మల జాతరలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్,జంగా.రాఘవరెడ్డి.కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం చేసుకొని నిలువెత్తు బంగారం సమర్పించిఅశేష భక్త జనవాహిని నడుమ, ఆ తల్లుల గద్దెల వద్ద మొక్కులు చెల్లించి, రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని మనసారా వేడుకున్నారు. ఆదివాసీసంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన మేడారం జాతర విశిష్టతను జంగా.రాఘవ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కుంభమేళా, భక్తికి ప్రతీక అయిన మేడారం సమ్మక్కసారలమ్మల ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పజావాణి కార్యక్రమం రద్దు జిల్లా కలెక్టర్

**భువనగిరి రూరల్ జనవరి 31 ప్రభాతవార్త**



: తెలంగాణ ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా కోడ్ అమలులో ఉన్నందున మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. అర్జీదారులు కలెక్టర్ కార్యాలయానికి రావద్దని, ఎన్నికల అనంతరం యధావిధిగా కొనసాగిస్తామని తెలిపారు.

## ఉచిత కంటి పరీక్ష శిబిరం ను సద్వినియోగం చేసుకోవాలి

**బీబీనగర్, జనవరి 31 ప్రభాతవార్త:**



ఉచిత కంటి పరీక్ష శిబిరమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామపంచాయతీ ఆవరణలో ఎస్ ఎస్ ఐ కేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కనకబోయిన కిషోర్, కడ్నె వెంకటేష్, కడెం అశోక్, కడెం సంపూర్ణ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.